# హోదా సాధించే వరకూ ఉద్యమం

## - మోసం చేసిన వారికి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి
## - సమర యాత్రలో వక్తలు - యాత్రకు వామపక్షాలు, ప్రజా సంఘాల మద్దతు

**ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి/కలెక్టరేట్**

ప్రత్యేక హోదా, విభజన హామీలను సాధించేంత వరకూ ఉద్యమం సాగిస్తామని ప్రత్యేక హోదా సాధన సమితి, వామపక్ష, ప్రజా సంఘాల నాయకులు పేర్కొన్నారు. ప్రత్యేక హోదా, విభజన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అనంతపురం నుంచి ప్రారంభమైన బస్సు యాత్ర డోన్ మీదుగా కర్నూలు, నంద్యాల మీదుగా సాగింది. కర్నూలు కలెక్టరేట్ వద్ద విద్యార్థి, యువజన, వామపక్ష, ప్రజాసంఘాల నాయకులు యాత్రకు ఘన స్వాగతం పలికారు. కర్నూలు కలెక్టరేట్ ఎదుట డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి అధ్యక్షతన నిర్వహించిన సభలో ప్రత్యేక హోదా సాధన సమితి కన్వీనర్ చలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ బిజెపి దక్షిణ భారత దేశంలో అధికారం చలాయించాలని చూస్తోందన్నారు. పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన విభజన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని, హోదా, విభజన హామీలు సాధించేందుకే మరో సారి యాత్ర చేపట్టామని తెలిపారు. ఇప్పటికైనా విభజన హామీలను అమలు చేయకపోతే విద్యార్థి, యువజన సంఘాలతో కలిసి కేంద్రం మెడలు వంచైనా సాధించుకుంటామని తెలిపారు. హోదా ముగిసిన అధ్యాయం అనే వారు చీడపురుగులన్నారు. హోదా సాధించేవరకూ ఆందోళన కొనసాగుతుందన్నారు. కడప ఉక్కు ఏర్పాటు చేయకపోగా విశాఖ ఉక్కును అమ్మేస్తుంటే రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు.

**వైసిపి, టిడిపి రాష్ట్రానికి ఏం చేశారు? : గౌస్ దేశాయ్**

టిడిపి, వైసిపి రాష్ట్రానికి ఏం చేశాయని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్ ప్రశ్నించారు. ఆయన మాట్లాడుతూ ఈ యాత్రకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు. మహాగర్జన పేరుతో ప్రజల్ని మభ్యపెట్టాలని చూడటం చాలా మోసకరమన్నారు. కర్నూలులో హైకోర్టు పెట్టేందుకు ఎవరు అడ్డుగా ఉన్నారో వైసిపి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కుర్చీ కోసం లోకేష్ యాత్ర చేస్తున్నారన్నారు. గతంలో బిజెపితో చంద్రబాబు కలిసే ఉన్నా హోదా సాధించలేకపోయారన్నారు. 151 మంది ఎమ్మెల్యేలను, 22 మంది ఎమ్మెల్యేలను ఇస్తే ఏం సాధించారని ప్రశ్నించారు. జగన్ మోహన్ రెడ్డి మూడు రాజధానుల పేరుతో కాలం గడిపారు తప్ప మరేం చేయలేదన్నారు. కేసుల్లో ఇరుక్కుని మోడీకి వ్యతిరేకంగా మాట్లాడటం లేదన్నారు. రాష్ట్రం కోసం, రాయలసీమ కోసం ఏం చేశారో చెప్పాలని ప్రజలు ప్రశ్నించాలని, ఓట్లను దండుకునేందుకు వచ్చే వారికి బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు.

**వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి**

హోదా ఇవ్వని పార్టీలకు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఐటియుసి జిల్లా కార్యదర్శి మునెప్ప అన్నారు. జగన్ అధికారంలోకి వచ్చి నాలుగేళ్ల అయినా హోదా రాలేదని, విభజన హామీలు అమలు కాలేదని అన్నారు. బిజెపి మాట మార్చి హోదా సాధ్యం కాదని అంటోందన్నారు. హోదా సాధించేంత వరకూ ఈ ఆందోళనలో పాల్గొంటామన్నారు. సిపిఐ ఎంఎల్ నాయకులు నరసింహులు, సిపిఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు మల్లికార్జున యాత్రకు మద్దతు తెలిపి మాట్లాడారు. ప్రత్యేక హోదా, విభజన హామీలను సాధించడంలో టిడిపి విఫలమైందని, తాము అధికారంలోకి వస్తే హోదా తెస్తామన్న జగన్ అధికారంలోకి వచ్చాకా హోదాను విస్మరించారని తెలిపారు. ఈ విషయంపై మంత్రులను, ఎమ్మెల్యేలను ప్రజలు నిలదీయాలన్నారు. కేంద్రంలో నిరంకుశ పాలన సాగిస్తున్న మోడీ, ఆయనకు వత్తాసు పలుకుతున్న జగన్, చంద్రబాబు మెడలు వంచేందుకు ఈ యాత్ర ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ యాత్రకు సిఐటియు, ఐద్వా, రైతు సంఘం, డిహెచ్‌పిఎస్ మద్దతు తెలిపాయి. అనంతరం నన్నూరు నారాయణ కాలేజీలో విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.రామన్న, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్న కుమార్, ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెనిన్ బాబు, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి, కార్యదర్శి భాస్కర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆనంద్ బాబు, సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ, ఐద్వా జిల్లా కార్యదర్శి అలివేలమ్మ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గురుశేఖర్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి మహేష్, పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయి

ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న రాధాకృష్ణ

# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

## - సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా

**ప్రజాశక్తి -కోడుమూరు**

ఎపి అంగన్వాడి యూనియన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా కోడుమూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో 7 సెక్టార్ ల టీచర్లు పాల్గొన్నారు. కోడుమూరు సిఐటియు మండల నాయకులు గఫూర్ మియ్యా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకష్ణ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల మీద విపరీతమైన పని భారం పెంచుతూ వేతనాలు పెంచకపోవడం దుర్మార్గమైన ఆలోచన అన్నారు. ఆరేళ్లుగా అంగన్వాడీలకు టిఎ బిల్లులు పెండింగులో ఉంచి కాలయాపన చేయడం భావ్యం కాదన్నారు. సుప్రీంకోర్టు అంగన్వాడీలకు గ్రాట్యూటీ చెల్లించమని ఇచ్చిన తీర్పును ఖాతరు చేయకుండా మొండిగా వ్యవహరిస్తున్నదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు మాదిరిగా అంగన్వాడీలు కూడా ఫేస్ యాప్ పెట్టాలని అధికారులు ఒత్తిడి చేయడం పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం ప్రయోగించినట్టుగా ఉందని అన్నారు. వెంటనే ఫేస్ యాప్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ వ్యవస్థపై పర్యవేక్షణ అధికారం పిడిలకు, సిడిపిఓలకు సూపర్‌వైజర్లకు ఉండగా సచివాలయాల, ఎండిఓ ల రాజకీయ నాయకులకు పర్యవేక్షణ అధికారం ఇవ్వడం అంటే అంగన్వాడి మహిళలను అనేక ఇబ్బందులకు గురి చేయడమే అవుతుందన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ. 26000 అమలు చేయలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు వర్తింప చేయకపోవడం చాలా బాధాకరమన్నారు. పట్టణాలు పల్లెలు అని తేడా చూపి అర్హులకు సంక్షేమ పథకాలలో భాగస్వాములు చేయకపోవడం ప్రభుత్వానికి తగదని అన్నారు. అంగన్వాడీల పని విధి విధానాలపై జాబ్ క్యాలెండరును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ వర్కర్ల డిమాండ్లను పరిష్కరించక కాలయాపన చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్ష మంది అంగన్వాడీలను సిఐటియు పోరాటాలకు సిద్ధం చేస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ధర్నా అనంతరం కోడుమూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సీనియర్ అసిస్టెంట్‌కు వినతి పత్రాన్ని అందజేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించాలని కోరారు. గూడూరు సిఐటియు మండల కార్యదర్శి జె. మోహన్, కోడుమూరు మండల కార్యదర్శి జిపి.ఈరన్న, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ప్రాజెక్టు నాయకురాలు సులమ్మ, అరుణ, ఫాతిమా, రజియా, మంజుల, రత్నమ్మ, మద్దమ్మ, ఉసేన్ బి, ఇందుమతి, అనంతమ్మ పాల్గొన్నారు.

# రాజ్యాంగ అమలే గణతంత్రం

## - ఎందరో మేధావుల కృషి ఫలితం - నేడు గణతంత్ర దినోత్సవం

**ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి**

**భారతదేశానికి బ్రిటీష్ పాలన నుంచి స్వాతంత్ర్యం వచ్చినా మనకుంటూ ఒక రాజ్యాంగం లేకుండా ఉండేది. మన దేశాన్ని మనమే పరిపాలించుకునేందుకు ఒక రాజ్యాంగాన్ని తయారు చేసుకోవాల్సి వచ్చింది. 1950 జనవరి 26న రాజ్యాంగం అమల్లోకి రావడంతో భారతదేశం పూర్తి గణతంత్ర దేశం అయింది. ఎందరో మేధావుల కృషి ఫలితంగానే ఇది సాధ్యమైంది...**

భారతదేశ చరిత్రలో 1950 జనవరి 26 భారతీయులందరం గుర్తు పెట్టుకోవాల్సిన అతి ముఖ్యమైన రోజు. 200 సంవత్సరాలపాటు బ్రిటీష్ వారి పరిపాలనలో మగ్గిన మన దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చింది. అప్పటివరకూ మనదేశ పరిపాలనా విధానం పూర్తిగా బ్రిటీష్ రాజ్యాంగం ప్రకారం జరిగేది. వారిని మనదేశం నుంచి వెళ్లగొట్టిన తరువాత మన దేశాన్ని మనమే పరిపాలించుకునేందుకు ఒక రాజ్యాంగాన్ని తయారు చేసుకోవాల్సి వచ్చింది. అలా 1950 జనవరి 26న రాజ్యాంగం నిర్మించబడి డాక్టర్ బాబూ రాజేంద్ర ప్రసాద్ మొట్టమొదటి రాష్ట్రపతిగా భారతదేశం పూర్తి గణతంత్ర దేశం అయ్యింది. ఆ రోజు నుంచి భారతదేశం పూర్తిగా ప్రజా ప్రభుత్వంగా రూపుదిద్దుకుంది. గణతంత్ర రాజ్యం అంటే ప్రజలే ప్రభుత్వము, ప్రభుత్వమే ప్రజలు అని అర్థం. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారత రాజ్యాంగాన్ని తయారు చేసేందుకు ఎంతో మంది మేధావులు, ఎన్నో దేశాల రాజ్యాంగాలను పరిశీలించారు. ఎన్నో రకాల అంశాలతో చాలా కాలంపాటు రాజ్యాంగ ఏర్పాటుకు కృషి చేసి రూపొందించారు. రాజ్యాంగాన్ని తయారు చేసేందుకు డాక్టర్ బాబూ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటు చేశారు. 1947 ఆగస్టు 29న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఛైర్మన్‌గా రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఏర్పాటయ్యింది. అనేక సవరణల అనంతరం 1949 నవంబరు 26న భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది. రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల కాలంలో పూర్తి చేసిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా గుర్తింపు పొందింది. ఇలా తయారైన రాజ్యాంగాన్ని 1950 జనవరి 26వ తేదీ నుంచి అమలు జరిపారు. ఆనాటి నుంచి భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగా అవతరించబడింది. అప్పటి నుంచి ఈ రోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నాం.

**మూడు సార్లు రాజ్యాంగ పఠనం...**

డ్రాఫ్టింగ్ కమిటీ ఏర్పడిన తరువాత, 1947 అక్టోబర్ చివరి నుంచి కమిటీ బిఎన్ రావు తయారుచేసిన ముసాయిదాను పరిశీలించడం ప్రారంభించింది. పలు మార్పులు, చేర్పులతో రాజ్యాంగం ముసాయిదాను 1948 ఫిబ్రవరి 21న రాజ్యాంగ సభ అధ్యక్షుడు ఆర్ రాజేంద్రప్రసాద్‌కు సమర్పించింది. ఈ ముసాయిదాలో 315 ఆర్టికల్స్, 8 షెడ్యూల్స్, 18 విభాగాలు ఉన్నాయి. ముసాయిదా కమిటీ రూపొందించిన తొలి డ్రాఫ్ట్‌ను పబ్లిక్‌లో ఉంచారు. దీనిపై అనేక వ్యాఖ్యలు, సూచనలు, సలహాలు, విమర్శలు వచ్చాయి. వీటన్నిటినీ ముసాయిదా కమిటీ నిశితంగా పరిశీలించింది. ఫలితంగా రాజ్యాంగ ముసాయిదాలో మరిన్ని సవరణలు జరిగాయి. 1948 నవంబర్ 4న అంబేద్కర్ రాజ్యాంగం తుది ముసాయిదాను అధికారికంగా రాజ్యాంగ సభలో ప్రవేశపెట్టారు. సభ సభ్యులందరికీ దీని కాపీని అందించారు. అంబేద్కర్ ముసాయిదా గురించి స్థూలంగా ప్రసంగించారు. ఇందులో ఎదురైన వివాదాలను పేర్కొన్నారు. దీన్నే రాజ్యాంగం ప్రథమ పఠనం అంటారు. అనంతరం, రాజ్యాంగ సభ సభ్యులు అందించిన సలహాలు, సూచనలతో రాజ్యాంగాన్ని మరోసారి సవరించారు. 1948 నవంబర్ 15న ద్వితీయ పఠనం ప్రారంభమైంది. రాజ్యాంగం ముసాయిదాలోని ప్రతి ఆర్టికల్‌ను రాజ్యాంగ సభ కూలంకషంగా చర్చించింది. ఈ ప్రక్రియ 1949 అక్టోబర్ 17 వరకు కొనసాగింది. డ్రాఫ్టింగ్ కమిటీ రాజ్యాంగం ముసాయిదాను మళ్లీ రివైజ్ చేసింది. చివరిగా 1949 నవంబర్ 14న తిరిగి రాజ్యాంగ సభలో ముసాయిదాను ప్రవేశపెట్టారు. దీన్ని తృతీయ పఠనం అంటారు. ఈ ముసాయిదాను సభలో ప్రవేశపెట్టినప్పుడు అంబేద్కర్ ప్రసంగిస్తూ, "అసెంబ్లీ ద్వారా నిర్ణయించిన ఈ రాజ్యాంగాన్ని ఆమోదించాలి" అని ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనను రాజ్యాంగ సభ సభ్యులు అంగీకరించారు. ఎట్టకేలకు 1949 నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదం పొందింది. రాజ్యాంగ సభ సభ్యులు అందరూ దీనిపై సంతకం చేశారు. రాజ్యాంగ సభలో ఎక్కువ చర్చలు డ్రాఫ్టింగ్ కమిటీ రూపొందించిన రాజ్యాంగం ముసాయిదాలపైనే జరిగాయి. రాజ్యంగ సభ నిర్వహించిన 166 సమావేశాల్లో 114 ముసాయిదాలపై జరిగినవే. 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం పూర్తిగా అమలులోకొచ్చింది. ముసాయిదా కమిటీ రూపొందించిన రాజ్యాంగం తుది ప్రతిలో మొత్తం 395 ఆర్టికల్స్, 8 షెడ్యూల్స్, 22 భాగాలు ఉన్నాయి. ఇప్పుడు 448 ఆర్టికల్స్, 12 షెడ్యూల్స్, 25 భాగాలు ఉన్నాయి.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని, మేయర్ బివై.రామయ్య

# మౌలిక సదుపాయాలు మెరుగే లక్ష్యం

**19, 20 వార్డుల్లో రూ.1.50 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్**

కర్నూలు నగరంలో మౌలిక సదుపాయాలు మెరుగుపరచడమే తమ లక్ష్యమని నగర మేయర్ బివై. రామయ్య, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం 19వ వార్డులో రూ.70 లక్షలతో శ్రీవారి కుటీర్ నుంచి వెంకటాద్రి నగర్ సబ్ స్టేషన్ వరకు డిస్పోసల్ డ్రెయిన్ నిర్మాణానికి, 20వ వార్డులో రూ.30 లక్షలతో వాసవి నగర్, విజయపురి కాలనీల్లో డబ్ల్యూబియం రోడ్డు నిర్మాణానికి, ధనలక్ష్మి నగర్లో రూ.50 లక్షలతో సిసి కాలువల నిర్మాణాలకు మేయర్, ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. వారు మాట్లాడుతూ నగర ప్రజలకు అన్ని సదుపాయాలు కల్పించేందుకు అనేక పనులకు శ్రీకారం చుట్టామని, అవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ఈ ఏడాది చివరికి కర్నూలు నగరం ఆదర్శవంత నగరంగా తీర్చిదిద్దేలా చర్యలు చేపట్టామన్నారు. కార్పొరేటర్ లక్ష్మిరెడ్డి, శ్వేతరెడ్డి, లక్ష్మికాంతరెడ్డి, నారాయణ రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, మిద్దె చిట్టెమ్మ, పల్లె శారద, నర్సింహులు, వై.వెంకటేశ్వర్లు, వైసిపి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్కిమి హనుమంత్ రెడ్డి, ఎస్ఇ శేషసాయి పాల్గొన్నారు.

# ఉపాధి పనులు కల్పించాలి : వ్యకాసం

**ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ :** ఇజిఎస్ కింద 200 రోజుల పని దినాలు రోజుకు 600 వేతనం ఇవ్వాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నాగన్న, మండల సహాయ కార్యదర్శి శేషయ్య డిమాండ్ చేశారు. బుధవారం రెండవ రోజు వ్యవసాయ కార్మికుల సమస్యల పైన కాల్వ హుసేనాపురం గ్రామ సచివాలయాల వద్ద నిరసన తెలిపి సచివాలయ అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి.నాగన్న, మండల సహాయ కార్యదర్శి శేషయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టంలో అనేక మార్పులు తీసుకొచ్చి నిర్వీర్యం చేసే విధంగా చర్యలకు పాల్పడుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కరింబాషా, మద్దిలేటి, రాముడు పాల్గొన్నారు.

# సారా విక్రేతలు అరెస్ట్

**ప్రజాశక్తి- వెల్దుర్తి :** మండల పరిధిలోని బోయనపల్లి, రత్నపల్లి గ్రామాలకు చెందిన ఇద్దరు మహిళా సారా విక్రేతలను స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఎస్ఐ శ్యాం ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం అరెస్టు చేసి డోన్ ఎక్సైజ్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచినట్లు ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. వారి వద్ద నుండి 10 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నామన్నారు. సెబ్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటు వజ్రాయుధం : కలెక్టర్

**ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం**

**ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్**

ప్రతి ఓటరు వజ్రాయుధం వంటి ఓటు హక్కు వినియోగించుకుని ప్రజాస్వామ్యంలో భాగస్వామ్యం కావాలని జిల్లా ఎన్నికల అధికారి , జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు ఓటర్లను కోరారు. బుధవారం కలెక్టరేట్లోని సునయన ఆడిటోరియంలో జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కలెక్టర్, జెసి ఎస్. రామసుందర్ రెడ్డి, డిఆర్ఒ ఎస్‌వి.నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. ఎన్నికల సంఘం ఓటర్ నమోదు సవరణ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం రెండుసార్లు చేపడుతుందన్నారు. ఓటు హక్కు నునమోదు చేసుకునేందుకు ఆన్‌లైన్ నమోదు చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్య నిర్మాణంలో ఓటరు ఎంతో క్రియాశీలకంగా వ్యవహరిస్తారన్నారు. ఓటర్ నమోదు సవరణ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఓటరుకు ఉన్నటువంటి ఓటు హక్కు ద్వారా పటిష్టమైన ప్రభుత్వాలను ఎన్నుకుంటారన్నారు. అనంతరం పలువురికి ఓటరు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. సీనియర్ సిటిజన్లకును ఘనంగా సన్మానించారు. పలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సట్కూరు సిఇఒ రమణ కర్నూలు ఆర్‌డిఒ హరిప్రసాద్, కర్నూలు అర్బన్ , కల్లూరు తహశీల్దారులు ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళి తదితరులు పాల్గొన్నారు.

**ఓటు భారతీయుల హక్కు**

**కర్నూలు కార్పొరేషన్:** ఓటు భారతీయులకు రాజ్యాంగం కల్పించిన హక్కు అని దానిని ప్రతి ఒక్క పౌరుడు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ పివి.రామలింగేశ్వర్ అన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని ఉద్యోగస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్‌తో పాటు ఎస్ఇ శేషసాయి,మేనేజర్ చిన్న రాముడు, కార్యదర్శి ఎస్ఎన్. లావణ్య, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రభుత్వ డిగ్రీకళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం**

**కర్నూలు కలెక్టరేట్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.కళావతి మాట్లాడుతూ పద్దెనిమిది సంవత్సరాలు నిండిన యువతి యువకులు ప్రతి ఒక్కరూ ఎటువంటి ప్రలోభాలకు తలొగ్గకుండా ఓటు హక్కును సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఉత్తమ సమాజ నిర్మాణానికి ఓటు ఒక వజ్రాయుధం వంటిదని పిలుపునిచ్చారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎ.సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులందరూ వయోజనులైన విద్యార్థినీ, విద్యార్థులు తప్పనిసరిగా ఓటరుగా తమ పేరును నమోదు చేసుకోవాలని చూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎ.వెంకటస్వామి, అధ్యాపకులు టి.మాదన్న, డాక్టర్ రోషన్న డాక్టర్‌కెవి. మధుసూదన్ అకడమిక్ కోఆర్డినేటర్ జె.హేమంత్, న్యాక్ కోఆర్డినేటర్ కెజి. మల్లిఖార్జున అధ్యాపకులు, కె. మురళీధర్, ఆర్.ఆదినారాయణరెడ్డి, డాక్టర్ డి.నాగన్న తదితరులు పాల్గొన్నారు.

**వెల్దుర్తిలో :** 18 సంవత్సరాలు నిండిన వయోజనులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ రాజేశ్వరి తెలిపారు. వెల్దుర్తి తహశీల్దార్ కార్యాలయంలో ఓటర్ల దినోత్సవం సందర్భంగా కార్యాలయ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. సీనియర్ సిటిజన్లను సన్మానించారు.

**తుగ్గలిలో :** 18 సంవత్సరాల దాటిన యువతి యువకులు ఓటు హక్కును వినియోగించుకోవాలని మండల తహశీల్దార్ రవి అన్నారు. తుగ్గలిలో ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. ఎంఇఒ రామ వెంకటేశ్వర్లు గౌడ్, ఆర్ఐ సుధాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటు హక్కు ప్రాధాన్యతను తెలుపుతూ ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్, జెసి, ఇతర అధికారులు

ప్రభుత్వ డిగ్రీకళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ

కర్నూలు కార్పొరేషన్ కార్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం

**జాతీయ పతాకాన్ని ఎగరవేయనున్న కలెక్టర్**

**ప్రజాశక్తి-కర్నూల్ కలెక్టరేట్**

కర్నూలు నగరంలోని పోలీస్ పరేడ్ మైదానంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని జిల్లా కలెక్టర్ గురువారం ఎగురవేస్తారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించి జిల్లా ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ ప్రసంగిస్తారు. ఈ సందర్భంగా పరేడ్ మైదానంలో ఆయా ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న సంక్షేమ , అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేశారు. ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన కూడా జరగనుంది. విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఆయా ప్రభుత్వ శాఖల్లో పని చేసే అధికారులకు ఉద్యోగులకు ఉత్తమ సేవా పురస్కారాలలో భాగంగా ప్రశంస పత్రాలను అందజేయనున్నారు. ఈ వేడుకల్లో తొలిసారిగా గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల కూడా ప్రశంసా పత్రాలను ఇస్తున్నారు. పోలీస్ పరేడ్ మైదానాన్ని ఎంతో సుందరంగా విద్యుత్తు దీపాలతో అలంకరించారు. మైదానంలో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# జాతీయ జూడో ఘనంగా నిర్వహించాలి

**ప్రజాశక్తి-కర్నూలు క్రైం**

జాతీయ జూడోను చక్కటి ఏర్పాట్లతో ఘనంగా నిర్వహించాలని కర్నూలు ఎంపి డాక్టర్ సంజీవ్ కుమార్ తెలిపారు. ఇండోర్ స్టేడియంలో ఈనెల 29వ తేదీ నుండి వచ్చే నెల రెండవ తేదీ వరకు జరగనున్న హేలో ఇండియా కేలో ఇండియా జూడో సౌత్ జోన్ జాతీయ పోటీలకు రావలసిందిగా ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్‌ను జూడో సంఘ ప్రతినిధులు బుధవారం వారి ఛాంబర్‌లో ఆహ్వాన పత్రాన్ని అందింజేశారు. ఎంపి సానుకూలంగా స్పందించి 30న జరగనున్న ప్రారంభ కార్యక్రమానికి వస్తున్నట్లు తెలిపారు.

# అడిగిన ప్రతి కూలికి ఉపాధి కల్పించాలి : ఎంపిడిఒ

**ప్రజాశక్తి-సి బెళగల్**

మండలంలో అడిగిన ప్రతి కూలికి ఉపాధి పనిని కల్పించాలని ఎంపిడిఒ రాముడు సంబంధించిన సిబ్బందికి ఆదేశించారు. బుధవారం పరిషత్‌లో సమీక్షించి మాట్లాడారు. ఉదయం 6 కంతా పని ప్రదేశంలో ఉండాలని కొలతల ప్రకారం చేస్తే రూ 257 వస్తుందని అన్నారు. అలాగే ఉపాధి పనులలో అవకతవకలు ఉండరాదని హెచ్చరించారు.

# ఈర్లదిన్నేలో డెంగీ నివారణకు చర్యలు

**ప్రజాశక్తి-సి బెళగల్**

మండలం లోని ఈర్లదిన్నేలో డెంగీబారిన పడ్డ కుటుంబాలలో ఇఒఆర్‌డి సందీప్ బుధవారం నివారణ చర్యలు చేపట్టారు. ఇక్కడే పలు వీధుల్లో పిచికారీ వంటివి చేపట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అంతేకాకుండా డెంగీ బాధితులకు మెరుగైన వైద్యం కోసం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు మీడియాలో పేర్కొన్నారు.

## ఓటే వజ్రాయుధం : తహశీల్దార్

**ప్రజాశక్తి - చిప్పగిరి**

ఓటు అనేది వజ్రాయుధం లాంటిదని, దాని ప్రాముఖ్యత ప్రతి ఒక్కరూ తెలుసుకొని ఉండాలని తహశీల్దార్ లక్ష్మీనారాయణ సూచించారు. బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా తహశీల్దార్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో బస్టాండ్ దగ్గర ఉన్న అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఓటు విశిష్టతను తహశీల్దార్ లక్ష్మీనారాయణ వివరించారు. ప్రధానోపాధ్యాయులు రఘునాథ్, ఎస్ఐ మల్లికార్జున, సీనియర్ అసిస్టెంట్ మధు స్వామి, విఆర్ఒ తిమ్మప్ప, ఉపాధ్యాయులు హనీఫ్, రంగనాయకులు, పిఇటి జానకి పాల్గొన్నారు. **గోనెగండ్ల** ఎంపిడిఒ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు తహశీల్దార్ వేణుగోపాల్, ఎంపిడిఒ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ తిమ్మారెడ్డి, ఎంఇఒ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేశారు. అనంతరం ఇఒఆర్‌డి నగేష్ అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు అయ్యస్వాములు, జె.ఉస్మాన్, గుమ్మల బాబు పాల్గొన్నారు. **కోసిగి (రూరల్)**తో పాటు అన్ని గ్రామాల్లో ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. నారాయణ డిగ్రీ కళాశాల, జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక వైఎస్ఆర్ సర్కిల్‌లో ప్రతిజ్ఞ చేయించారు. తహశీల్దార్ రుద్ర గౌడ్, ఆర్ఐ తిక్క స్వామి, వైసిపి సీనియర్ నాయకులు ఎస్.మాణిక్యరాజు, ప్రధానోపాధ్యాయులు నీలకంఠ, కృష్ణమూర్తి, పిడి.రాజారామ్ పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగులపై ఎమ్మెల్యే అసహనం

**ప్రజాశక్తి - ఆదోని**

పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే

ప్రభుత్వ కార్యక్రమమైన 'గడపగడపకు' పట్ల నిర్లక్ష్యం వహించడం ఏమిటని ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి సచివాలయ ఉద్యోగులపై అసహనం వ్యక్తం చేశారు. బుధవారం పట్టణంలోని 4వ వార్డులో గోకర్ జెండా ఏరియాలో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి ప్రతి గడపకూ తిరుగుతూ వీధిలో నెలకొన్న సమస్యలు తెలుసుకుంటూ నవరత్నాల గురించి ప్రజలకు వివరించారు. ఉదయం 9 గంటలకు రావాల్సిన సచివాలయ ఉద్యోగులు 11 గంటలైనా విధులకు హాజరు కాకపోవడం ఏమిటని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఇలాగే వ్యవహరిస్తే సెలవు రోజుల్లో కూడా 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహిస్తామని హెచ్చరించారు. సమయపాలన పాటించకుంటే ఎలా అంటూ నిలదీశారు. పద్ధతి మార్చుకోవాలని, లేకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ నరసింహులు, కార్పొరేషన్ డైరెక్టర్లు మంజుల, రేణుక, అహ్మద్ బాష, మస్తాన్, సలీం, సునార్, అబ్దుల్ ఖాదర్, కౌన్సిలర్ ఉమామహేశ్వరి, చలపతి, చిన్న, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ కామాక్షి తిమ్మప్ప, మహిళా నాయకులు శ్రీలక్ష్మి, వైసిపి పట్టణ అధ్యక్షులు దేవా, నాయకులు సంజీవ్, బిటి.లక్ష్మణ, కిషోర్, శ్రీధర్, వేణు, రహిమాన్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజినీర్లు మదన్, కృపాకర్ ఉన్నారు.

## జీతాలివ్వలేని దౌర్భాగ్య స్థితుల్లో వైసిపి

**- టిడిపి ఆలూరు ఇన్‌ఛార్జీ, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ**

**ప్రజాశక్తి - చిప్పగిరి**

రాష్ట్ర ఉద్యోగులకు నెలనెలా జీతాలు కూడా ఇవ్వలేని దౌర్భాగ్య స్థితిలో వైసిపి ప్రభుత్వం ఉందని టిడిపి ఆలూరు ఇన్‌ఛార్జీ, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ఎద్దేవా చేశారు. బుధవారం టిడిపి కన్వీనర్ లాయర్ షేక్షావలీ ఆధ్వర్యంలో నేమకల్లు, సంఘాల, కొందనగుర్తి గ్రామాల్లో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' నిర్వహించారు. ఆమెకు నేమకల్లు టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ సొంత ఖజానా నింపుకొని ప్రజలపై మోయలేని భారాలు వేస్తున్నారని మండిపడ్డారు. అర్హత ఉన్న లబ్ధిదారులు 100 మంది ఉంటే కేవలం 40 మందికి బటన్ నొక్కి నిధులను మంజూరు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం తప్పుల మీద తప్పులు చేస్తూ ముందుకెళ్తోందని మండిపడ్డారు. గ్రామాల్లో వైసిపి తరపున గెలిచిన సర్పంచులకు నిధులు లేక, పనులు చేయలేక మనోవేదనకు గురవుతున్నారని తెలిపారు. నేమకల్లు గ్రామానికి శాశ్వత నీటి పరిష్కారం చూపుతామని చెప్పారు. మాజీ జడ్‌పిటిసి మీనాక్షి నాయుడు, సర్పంచి పురుషోత్తం, టిడిపి సీనియర్ నాయకులు రఘు ప్రసాద్ రెడ్డి, పాముల సన్నప్ప, మాజీ కన్వీనర్ నగరడోన క్రిష్టప్ప, మాజీ ఎంపిటిసి భాస్కర్, తిమ్మయ్య, అంబయ్య, సతీష్, మిరపకాయల చంద్ర, మేకల రామాంజని, ఉమాకాంత్, జయన్న పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి

**ప్రజాశక్తి -దేవనకొండ**

మండలంలోని అలారుదిన్నె గ్రామంలో బోయ చిన్న రంగన్న కుమారుని వివాహ వేడుకకు బుధవారం కేంద్ర మాజీ మంత్రి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మల్లయ్య, రామారావు నాయుడు ఇళ్లలో జరిగిన తేనీటి విందుకు హాజరయ్యారు. టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్, బడిగింజల రంగన్న, ఉచ్చీరప్ప, మలకన్న, వీరేష్, వెంకటస్వామి గౌడ్, సుభాన్, డీలర్ బండ్లయ్య, మాల బండ్లయ్య, రమణారెడ్డి, రాజగోపాల్ గౌడ్, రాజా సాహెబ్ పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

**- ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్**

**ప్రజాశక్తి-ఆదోనిరూరల్**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తెలిపారు. బుధవారం పట్టణంలోని బాలికల పాఠశాలలో సబ్ కలెక్టర్, సర్వ శిక్ష అభియాన్ పిఒ వేణుగోపాల్‌తో కలిసి ఎంఇఒలకు, ప్రధానోపాధ్యాయులుకు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాఠశాలలోని ఉపాధ్యాయులు మొదలుకొని డిప్యూటీ డిఇఒ వరకు ప్రతి ఒక్కరూ కృషి చేస్తేనే పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించగలమని తెలిపారు. గ్రామీణ పాఠశాలల్లో చదివే విద్యార్థులు పదో తరగతి ఫెయిల్ అయితే మళ్లీ చదవడం కష్టమని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదివే ప్రతి విద్యార్థి కచ్చితంగా ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని సూచించారు. హాస్టల్, రెసిడెన్షియల్ పాఠశాలల్లోని విద్యార్థులను చైతన్య పరిస్తే అనుకున్న లక్ష్యాన్ని చేరవచ్చని తెలిపారు. ప్రతి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాఠశాలలో పదో తరగతి విద్యార్థులపై శ్రద్ధ ఉంచి ప్రణాళికబద్ధంగా చదువుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి విద్యార్థుల చదువు గురించి చర్చించాలని తెలిపారు. విద్యార్థులు ఏ సబ్జెక్టులో బలహీనంగా ఉంటారో ఉపాధ్యాయులు వారికి ఆ సబ్జెక్టుపై ప్రత్యేక తరగతులు తీసుకొని ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. పదో తరగతి పరీక్షలు ఏప్రిల్‌లో నిర్వహించబోతున్నారని, సమయం చాలా తక్కువ ఉందని తెలిపారు. లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి ఉపాధ్యాయుడూ కృషి చేయాలని చెప్పారు. సబ్జెక్టు వారీగా గ్రూపులు ఏర్పాటు చేసి ఏ సబ్జెక్టులో ఏ విధంగా బోధిస్తే విద్యార్థులకు అర్థమవుతుందో ఆ రీతిలోనే బోధించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ సంక్షేమ శాఖల అధికారులు, డివిజన్‌లోని ఎంఇఒలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న గురు శేఖర్

## దరఖాస్తు గడువు పొడిగించాలి

**- రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు గురుశేఖర్**

**ప్రజాశక్తి - ఆదోని**

జగనన్న చేదోడుకు దరఖాస్తు గడువు పొడిగించాలని రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గురుశేఖర్, ముక్కన్న కోరారు. బుధవారం ఆదోని సిఐటియు కార్యాలయంలో రజక సంఘం సమావేశం ఈరన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రజక, నాయీ బ్రాహ్మణ, టైలర్ వృత్తిదారులకు మూడో విడత జగనన్న చేదోడుకు రాష్ట్ర ప్రభుత్వం సమయం ఇవ్వకుండా 26వ తేదీ చివరి రోజు అని ప్రకటించడం తగదన్నారు. సమయం తక్కువగా ఉందని, ఈనెల 30న లబ్ధిదారుల ఖాతాలో జమ చేసే కార్యక్రమం ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం దుర్మార్గమని తెలిపారు. గతంలో ఉన్న కులం సర్టిఫికెట్, లేబర్ సర్టిఫికెట్ చెల్లవని, కొత్తగా అన్ని సర్టిఫికెట్లు తీసుకురావాలని చెప్పడం దుర్మార్గమని పేర్కొన్నారు. వారం రోజులు గడువు ఇవ్వాలని కోరారు. పట్టణ అధ్యక్షులు ఈరన్న, జిల్లా కమిటీ సభ్యులు రామన్న, నాగప్ప, వీరస్వామి, రంజిత్, ఈరన్న పాల్గొన్నారు.

## లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరందిస్తే వలసలు వెళ్లబోం

**- పీడీకి చిలుకలడోన గ్రామస్తుల విన్నపం**

**ప్రజాశక్తి - మంత్రాలయం**

లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసి సాగు నీరందిస్తే గ్రామం నుంచి వలసలు వెళ్లబోమని డిఆర్‌డిఎ పీడీ వెంకటసుబ్బయ్యకు చిలుకలడోన గ్రామస్తులు విన్నవించారు. బుధవారం ఎంపిడిఒ ప్రభావతి అధ్యక్షతన చిలుకలడోన, సూగూరు గ్రామ పంచాయతీల పరిధిలో గ్రామసభలు నిర్వహించారు. వలసలు వెళ్లేందుకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో కూడా పనులు ఉన్నాయని, ఉపాధి పనులు కూడా గ్రామంలో జరుగుతున్నాయని, ఎక్కువ సంపాదన కోసమే వలస వెళ్తున్నామని ప్రజలు తెలిపారు. ప్రతేడాది 30 నుంచి 60 రోజులు మాత్రమే అధిక సంపాదన కోసం వెళ్తామని, 6 నుంచి 8 వారాల ఉపాధి వేతనాలు రాలేదని, త్వరగా వచ్చేవిధంగా చూడాలని వలస వెళ్తున్న వారు పేర్కొన్నారు. సూగూరు పంచాయతీలో మిరప పంట ఎక్కువగా ఉన్నందున ఇతర గ్రామాల నుంచి రోజూ 200 మందికి పైగా మిరప కోతలకు వస్తున్నారని తెలిపారు. తుంగభద్ర నది నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీటి వసతి కల్పిస్తే ఎవరూ వలస వెళ్లరని వివరించారు. స్పందించిన పీడీ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఎపిఒ తిమ్మారెడ్డి, ఇసి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఉపాధి పని దినాలు పెంచాలి

**- వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు తిమ్మన్న**

**ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్**

ఉపాధి కూలీల వలసలు నివారించాలంటే రూ.600 వేతనం ఇవ్వాలని, 200 రోజులు పని దినాలు కల్పించాలని వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.తిమ్మన్న, మండల అధ్యక్షులు ఏసేపు డిమాండ్ చేశారు. బుధవారం ఎంపిడిఒ బంగారమ్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వలసలను నివారిస్తామని చెబుతున్నాయి తప్ప ఎక్కడా ఆగడం లేదని తెలిపారు. ఉపాధి హామీలో కేవలం రూ.250 కూలి వస్తోందని, వలస వెళితే రూ.400 నుంచి రూ.500 దాకా వేతనం లభిస్తుందని చెప్పారు. ఉపాధి కూలీలు వలసలకు సిద్ధపడుతున్నారని తెలిపారు. వ్యవసాయ కూలీలు ఆనంద్, ప్రసాద్, రవి, నాగరాజు, విజయ్ పాల్గొన్నారు. **దేవనకొండ** మండలంలోని పి.కోటకొండ గ్రామంలో వ్యకాస ఆధ్వర్యంలో సచివాలయం ముందు ఆందోళన చేపట్టి, అధికారులకు వినతి పత్రం అందజేశారు. వ్యకాస నాయకులు ఓంకార్, గ్రామ నాయకులు రాముడు, గంగాధర్, కౌలయ్య, కౌలుట్లయ్య పాల్గొన్నారు.

## అకాల వర్షాల వల్ల నష్టపోయిన మిరప రైతులను ఆదుకోవాలి

**- రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు**

**ప్రజాశక్తి-ఆదోనిరూరల్**

అకాల వర్షాల వల్ల నష్టపోయిన మిరప రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.వెంకటేశులు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని పెద్దహరివాణం గ్రామంలో పర్యటించి మిరప రైతులతో మాట్లాడారు. పెద్దహరివాణం గ్రామంలో దాదాపు 3 వేల ఎకరాల్లో మిరప పంట సాగు చేశారని, ఎకరాకు 2 కింటాళ్లు కూడా దిగుబడి రాలేదని చెప్పారు. ఎకరాకు రూ.లక్ష దాకా పెట్టుబడి పెట్టారని, పంట పొలాలను అధికారులు పరిశీలించలేదని తెలిపారు. వర్షాల వల్ల నష్టపోయిన మిరప రైతులకు ఎకరాకు రూ.లక్ష పరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే మిరప రైతులను సమీకరించి ఈనెల 31న తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. రైతులు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న వెంకటేశులు

## దేశంలో ఎక్కడా లేని ఆంక్షలు ఎపిలోనే ఎందుకు..?

**- ధ్వజమెత్తిన మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు**

**ప్రజాశక్తి - ఆదోని**

రాజకీయ పార్టీలు కార్యక్రమాలు నిర్వహించుకోవాలంటే దేశంలో ఎక్కడా లేని ఆంక్షలు రాష్ట్రంలోనే ఎందుకు అమలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు ధ్వజమెత్తారు. బుధవారం పట్టణంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రను ఈనెల 27న కుప్పంలో ప్రారంభించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రారంభ సమయంపైనా పోలీసులు ఆంక్షలు పెట్టడం సరికాదన్నారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా టిడిపి ఎలాంటి ఇబ్బందులకూ గురి చేయలేదని, లోకేష్ చేపట్టే పాదయాత్రపై ప్రభుత్వం ఎందుకు ఉలిక్కి పడుతోందని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ చేపట్టిన 'భారత్ జోడో యాత్ర'కు కేంద్ర ప్రభుత్వం, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి ఆంక్షలూ పెట్టలేదన్నారు. మాజీ ముఖ్యమంత్రులు వైఎస్ఆర్, చంద్రబాబు నాయుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, షర్మిల చేపట్టిన పాదయాత్రకు అప్పటి ప్రభుత్వాలు ఏమైనా అభ్యంతరాలు చెప్పాయా అంటూ ప్రశ్నించారు. చిన్నపాటి ఘర్షణ జరిగినా యాత్రకు అనుమతి లేదంటూ షరతు పెట్టడం చూస్తుంటే యువగళం యాత్రను ప్రభుత్వం అడ్డుకునే ప్రయత్నం చేస్తోందనడంలో ఎలాంటి సందేహమూ లేదన్నారు. ఎంత కష్టమైనా, ఇబ్బందులు పెట్టినా లోకేష్ పాదయాత్ర కొనసాగేలా అండగా ఉంటామని తెలిపారు. లోకేష్ పాదయాత్రకు తాము సంఘీభావం తెలుపుతున్నామన్నారు. ఆదోనిలో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించి అభయాంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తామని తెలిపారు. అక్కడ నుంచి శ్రీనివాస్ భవన్ అంబేద్కర్ విగ్రహం మీదుగా ఎన్‌టిఆర్ విగ్రహం వరకు సంఘీభావ పాదయాత్ర నిర్వహిస్తామని చెప్పారు. టిడిపి కార్యదర్శి బుద్ధారెడ్డి, బీసీ సెల్ ప్రచార కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ తిమ్మప్ప, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణ, జయరాం, బీసీ సెల్ సాధికారిక నాయకులు గోనబావి గోపాల్, నాయకులు జగదీష్, మల్లికార్జున, విరుపాక్షి, రామాంజనేయులు, ఫొటో వెంకటేష్, వీరేష్ ఉన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మీనాక్షి నాయుడు

## అమెరికాలో ఆదోని అమ్మాయి మృతి

**ప్రజాశక్తి-ఆదోనిరూరల్**

అమెరికాలో నాలుగు నెలలుంటే మంచి ఉద్యోగం. ఇంతలోనే రోడ్డు ప్రమాదంలో మృతి. బంధువుల వివరాల మేరకు... కర్నూలు జిల్లా ఆదోని ఎంఐజి కాలనీకి చెందిన జాహ్నవి (23) ఎంఎస్ చదువు కోసం అమెరికా దేశంలోని సియాటికి వెళ్లారు. జాహ్నవి కళాశాల ముగించుకుని రోడ్డు దాటుతుండగా పోలీసు పెట్రోల్ వాహనం కింద చిక్కుకొని మృతి చెందినట్లు బుధవారం తెలిపారు. జాహ్నవి తండ్రి కానిస్టేబుల్ శ్రీకాంత్, తల్లి విజయలక్ష్మి కుమార్తె మరణ వార్త విని సొమ్మసిల్లి పడిపోయారు. మరో నాలుగు నెలల్లో చదువు పూర్తి చేసి ఉంటే అమెరికాలో ఉద్యోగం వచ్చేదని తెలిపారు. ఈ సంఘటనతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. జాహ్నవి మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. జాహ్నవి మృతదేహాన్ని ఆదోనికి రప్పించడం కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు.

## గుండెపోటుతో వైసిపి నాయకుడు మృతి

**ప్రజాశక్తి - మంత్రాలయం**

మంత్రాలయంలోని రాఘవేంద్ర నగర్ కాలనీలో నివాసముంటున్న వైసిపి నాయకులు గుడికల్ అబ్రహాం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైసిపి రాష్ట్ర యువ నేత వై.ప్రదీప్ రెడ్డి అబ్రహాం మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అబ్రహాం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అండగా ఉంటామని, అధైర్య పడొద్దని భరోసా ఇచ్చారు. వైసిపి పట్టణ ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, సర్పంచి తెల్లబండ్ల భీమయ్య ఉన్నారు.

## విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

**ప్రజాశక్తి-ఆలూరు**

మండలంలోని మొలగవల్లి, హత్తిబెళగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రిన్యూ పవర్ ఆధ్వర్యంలో బుధవారం దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రిన్యూ పవర్ అడ్మిన్ శ్రీనివాసులు, సైట్ మేనేజర్ ఉదయ్ మాట్లాడారు. పేదలకు, విద్యార్థులకు అన్ని వర్గాలకూ సహాయం చేయడంలో రిన్యూ పవర్ సంస్థ ముందుంటుందని తెలిపారు. 400 మందికి పైగానే దుప్పట్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుమల రావు, పి.సుధాకర్ పాల్గొన్నారు.

## కనుల పండువగా సుంకులమ్మ దేవర

**ప్రజాశక్తి - ఆస్పరి**

మండలంలోని యాటకల్లు గ్రామంలో సుంకులమ్మ ఊరు దేవరను బుధవారం గ్రామస్తులు కనుల పండువగా నిర్వహించారు. సుంకలమ్మకు జలాభిషేకం, ఆకుపూజ, కుంకుమార్చన, మంగళ హారతి, పంచామృతాభిషేకాలతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కుంభోత్సవాన్ని మహాదేవప్ప ఇంటి నుంచి కుంభాలను ఊరేగింపుగా దేవాలయానికి చేర్చారు. అన్ని కులాల కుంభాలు పురవీధుల గుండా ఊరేగింపుగా దేవాలయానికి చేరుకున్నాయి. భక్తులతో ఆలయం కిటకిటలాడింది. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా ఎస్ఐ వరప్రసాద్ బందోబస్తు నిర్వహించారు.

**మంత్రి సోదరుల ప్రత్యేక పూజలు**

సుంకులమ్మ దేవర ఉత్సవాల్లో భాగంగా సుంకలమ్మకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సోదరులు, శ్రీదేవరగుట్టు మాళమల్లేశ్వర స్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, వైసిపి ఆలూరు ఇన్‌ఛార్జీ గుమ్మనూరు నారాయణ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నాయకులకు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

ముందుగా వైసిపి నాయకులు మంత్రి సోదరులకు శాలువా కప్పి, పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. సర్పంచి సుధమ్మ, ఎంపిటిసి లక్ష్మీ, సొసైటీ ఛైర్మన్ గోవర్ధన్, జడ్‌పిటిసి దొరబాబు, మండల కన్వీనర్ పెద్దయ్య, కో కన్వీనర్ పురుషోత్తం రెడ్డి, సొసైటీ సిఇఒ అశోక్, సర్పంచి హరికృష్ణ, నాయకులు శివ, లక్ష్మన్న, సుధాకర్, సుధా, రాముడు, ఈరన్న, బసవరాజు, తిమ్మప్ప, ప్రకాష్, కౌలుట్ల, రాజన్న గౌడ్ పాల్గొన్నారు.

## ఉపాధి పనులను ఉపయోగించుకోండి

**- సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్**

**ప్రజాశక్తి-ఆదోనిరూరల్**

గ్రామాల్లోని ప్రజలు ఉపాధి పనులను ఉపయోగించుకోవాలని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తెలిపారు. వలసల నివారణకు మండలంలోని కపటి, నాగలాపురం పంచాయతీల్లో సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించారు. వలసలు వెళ్లడానికి గల కారణాలు సబ్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వలసలు వెళ్లడం వల్ల ఎదురయ్యే సమస్యలను ప్రజలకు వివరించారు. గ్రామాలు వదిలి వలస వెళ్లకుండా ఉపాధి హామీ చట్టాన్ని ఉపయోగించుకొని లబ్ధి పొందాలని తెలిపారు. అదనపు వేతనం కోసమే ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నట్లు గ్రామస్తులు సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఏపీడీ లోకేష్, ఎంపిడిఒ గీతావాణి, పంచాయతీ సెక్రటరీ నాగరాజు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ఉరుకుందలో వేలం పాటలు

**ప్రజాశక్తి - కౌతాళం**

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాల్లో ఒకటైన శ్రీనరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థానంలో బుధవారం వేలంపాటలు నిర్వహించారు. దేవాలయ సహాయ కమిషనర్ వాణి, దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆదిశేషు నాయుడు ఆధ్వర్యంలో వేలం పాటలు నిర్వహించారు. ప్రింటింగ్, వంట చెరకు సప్లయి, ప్లంబింగ్, సులభ్ కాంప్లెక్స్, సెల్‌ఫోన్, బ్యాగుల స్టాల్, పూలు, పూల దండ సప్లయి, కలగలుపు బియ్యం పోగు చేసుకునే హక్కు, క్లాత్ సప్లయి, విద్యుత్ వస్తువుల సరఫరా కోసం, ఆన్‌లైన్, షీల్డ్, బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. కలగలుపు బియ్యం పోగు చేసుకునే హక్కు కె.మోహన్ రూ.13.12 లక్షలకు, రెడ్డి మమత పాటదారులు రూ.14,01,500కు ఆన్‌లైన్ టెండర్ వేశారు. అధిక ధర పలికి రెడ్డి మమత పాట దక్కించుకున్నారు. ప్రింటింగ్, విద్యుత్ వస్తువుల సప్లయి కోసం ముగ్గురు చొప్పున పోటీ పడడంతో, తక్కువ నమోదు చేశారని, పరిశీలించి ప్రకటిస్తామని అధికారులు తెలిపారు. మిగిలినవి వాయిదా వేసినట్లు దేవాలయ సహాయ కమిషనర్ వాణి ప్రకటించారు. ఈ వేలం పాటలకు పాలక మండలి సభ్యులు ఎవరూ హాజరు కాకపోవడం కొసమెరుపు. వారికి అధికారులు సమాచారం ఇవ్వకపోవడంతో హాజరు కాలేదని సమాచారం.

ఉరుకుందలో వేలం పాటలు నిర్వహిస్తున్న అధికారులు

## 'అంగన్వాడీలకు కనీస వేతనమివ్వాలి'

**ఆదోని :** అంగన్వాడీ కేంద్రాల్లో తల్లులు, పిల్లల ఆలనపాలనా చూస్తున్న అంగన్వాడీ హెల్పర్లు (ఆయాలకు) కనీస వేతనమివ్వాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఆదోని అర్బన్ ప్రాజెక్టు కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ సీనియర్ నాయకులు మహానంద రెడ్డి, లక్ష్మన్న, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు పద్మ, సరోజ, సాలమ్మ మాట్లాడారు. సీనియారిటీ ప్రకారం హెల్పర్లకు పదోన్నతులు కల్పించాలని కోరారు.

---

కర్నూలు నగరం, వీకర్‌సెక్షన్ కాలనీ, ఇంటి నెం.76-97-243లో నివాసము ఉంటున్న ఎస్. చాంద్‌బాష, తండ్రి మహబూబ్‌బాషకు సంబంధించిన డాక్యుమెంట్ నెం.736/2012, సర్వే నెం. 71, ఎల్.పి. నెం.72/71, శ్రీదేవి నగర్, కల్లూరు మండలం, కర్నూలు. 122.22 చదరపు గజాల భూమి ఉంది. 04-12-2022న మా ఇంటి నుండి ద్విచక్ర వాహనంపై బళ్ళారి చౌరస్తాకు వెలుతున్న సమయంలో పడిపోయాయి. ఈ డాక్యుమెంట్లు దొరికిన వారు 9849973438 నంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయగలరు.

---

**పాస్‌పోర్ట్ మిస్సింగ్ అయినది**

కొడిగాడె మహహమ్మద్ షఫీ తండ్రి మహబూబ్ పిరాని సాహెబ్ వయస్సు 58 సం॥ షాపు నెంబర్ -7, గౌసియా ఆప్టకల్స్ కర్నూలు మున్సిపాలిటి బంగి అనంతయ్య కాంప్లెక్స్ పాత కంట్రోల్ రూమ్ ఎదురుగా, కర్నూలు - 518002. కర్నూలు నగరములో 02-10-2009వ తేదీన వరుదలో నా పాస్‌పోర్ట్ పుస్తకం బి 3235909 కంట్రోల్ రూమ్ పరిసర ప్రాంతములో నా షాపు ముందు మిస్సింగ్ అయినది. నా యొక్క పాస్‌పోర్ట్ పుస్తకము ఎవ్వరికైనన చిక్కిన యెడల, నాకు గానీ, నా యొక్క న్యాయవాదికి గాని తెచ్చి ఇవ్వగలరు. తగిన పారితోషికము ఇవ్వబడును.

కె. బలరాముడు,
న్యాయవాది, ఆఫీస్ 64-19ఎ,
మున్సిఫ్ కోర్టు రోడ్, పాతబస్టాండ్, కర్నూలు.
సెల్: 9849722621, 7013898767

---

**ADONI MUNICIPALITY**

**e-Procurement Tender Notice**

**Roc.No.19/2022-23-E1** **Dated : 25-01-2023**

Invites Tender Notice Under General Funds

Down loading Start date and Time : 27.01.2023 @ 11.00 AM

Down loading End date and Time : 03.02.2023 @ 3.00 PM

For further details the tenderer may visit e-procurement platform on **www.tender.apeprocurement.gov.in.** or Cell No.9849906650

**Commissioner, Adoni Municipality.**

---

**IN THE COURT OF THE JFCM CUM SPECIAL MOBILE JUDGE : KURNOOL**
**O.S.NO. 279/2021**

Canara Bank Limited, Rep. by its Manager, SME Branch, Kurnool. ... Plaintiff

-Vs-

M/S Iswarya Laxmi Fashions, Rep by its Propreitor Usha Rani Mungara ... Defendant

**2వ ప్రతివాదికి దావా సమన్లు**

M/s Iswarya Laxmi Fashions, Rep by its Propreitor Usha Rani Mungara Plot no.1 Uma Nilayam, Venkat Reddy Thota Sri Nagar Colony, Kurnool-518002.

పై నంబరు దావా లో వాది ప్రతివాది అయిన మీపైన పై కోర్టులో దావా దాఖలు చేసినాడు. ఇందులో రెండవ ప్రతివాది అయిన మీకు కోర్టు నుండి పంపిన సమన్లు మీకు చేరనందున కోర్టు వారు ఈ పత్రిక ద్వారా మీకు సమన్లు తెలుపమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పై దావపైన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 02-02-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని పై కోర్టులో హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

**కోర్టు వారి ఉత్తర్వుల మేరకు**

**తేది : 02-02-2023**

**షేక్. మాలిక్ బాషా,**
వాది పరం న్యాయవాది
కర్నూలు.

---

**IN THE COURT OF THE JFCM CUM SPECIAL MOBILE JUDGE : KURNOOL**
**O.S. NO. 1214/2021**

Canara Bank Limited, Rep. by its Manager, SME Branch, Kurnool. ... Plaintiff

-Vs-

Ramudu Dupam ... Defendant

**2వ ప్రతివాదికి దావా సమన్లు**

Ramudu Dupam S/o D.Madesh, Hindu, Business, H.No. 82/37/3, Shareen Nagar, Kurnool.

పై నంబరు దావా లో వాది ప్రతివాది అయిన మీపైన పై కోర్టులో దావా దాఖలు చేసినాడు. ఇందులో రెండవ ప్రతివాది అయిన మీకు కోర్టు నుండి పంపిన సమన్లు మీకు చేరనందున కోర్టు వారు ఈ పత్రిక ద్వారా మీకు సమన్లు తెలుపమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పై దావపైన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 02-02-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని పై కోర్టులో హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

**కోర్టు వారి ఉత్తర్వుల మేరకు**

**తేది : 02-02-2023**

**షేక్. మాలిక్ బాషా,**
వాది పరం న్యాయవాది
కర్నూలు.

---

**మహారాజ శ్రీ కర్నూలు నాలుగవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి (ప్రో & ఎక్సైజ్ ) కోర్టులో**

O.S . NO. 115 / 2019

R. దేవ ఆశీర్వదమ్మ ... వాది

-Vs-

పార్వతమ్మ వగైరా ... ప్రతివాదులు

**3వ ప్రతివాదికి దావా సమన్లు**

1. E. రామస్వామి తండ్రి E. రామదాసు, వ్యాపారం, ఇంటి నెం. 70-2-530-450-A, కల్లూరు గ్రామం మరియు (మం) కర్నూలు జిల్లా.

పై నంబరు దావా లో వాది ప్లెయింట్ షెడ్యూలు దాఖలా ఆస్తిని తనదని రుజువు చేసుకొనుటకు మరియు సదరు షెడ్యూలు లో ప్రతివాది గానీ వారి మనుషులు గానీ ఎవరైన గానీ ప్రవేశించకుండా పర్మినెంట్ ఇంజన్‌క్షన్ ఉత్తర్వు ఇప్పించమని మరియు కోర్టు ఖర్చులు కొరకు దావా దాఖలు చేసినది. ఇందులో 3వ ప్రతివాది అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 14-02-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

**SCHEDULE :** The Plot situated in Sy.no. 292, plot no.50 an extent of Ac. 0.04 cents within the limits of Kallur (V &M) and Kurnool Dt., within the Sub-Registratioin of Kurnool and Registration District of Kurnool within the following boundaries:

**Boundaries :**
East : 30 feet, West : Plot no.47
North : Plot no. 49, South : Plot no. 51.

**Measurments :**
East to West : 53 feet or 16.1544 meters,
North to South : 33feet or 10.3486 meters.
Total Extent : Ac. 0.04 cents.

**కోర్టు వారి ఉత్తర్వుల మేరకు**

**తేది : 14-02-2023**

B. నాగలక్ష్మీ రెడ్డి
వాది పరం న్యాయవాది, కర్నూలు.

---

**మహారాజ శ్రీ కర్నూలు ఒకటవ అదనపు జిల్లా జడ్జి కోర్టులో**

E.P .NO. 25 / 2016 in A.A . No. 42 / 2009

M/S శ్రీరామ ట్రాన్స్ పోర్టు ఫైనాన్స్ కంపెని లిమిటెడ్, కర్నూలు Rep by పవర్ ఆఫ్ అటార్నీ by authorised signentory

Mr. G. రాజశేఖర్ సాయి ... D.H.R

-Vs-

M. వెంకటేశ్వర రెడ్డి పోతివారసులు

M. లక్ష్మీ నిర్మల వగైరా ... J.Drs

**4,5 J.Drలకు ఆర్డర్ 21 రూలు 54 C.P.C ప్రకారం నోటీసులు**

4. M. మీనా రెడ్డి తండ్రి M. వెంకటేశ్వర రెడ్డి
5. M. జ్యోతి రెడ్డి తండ్రి M. వెంకటేశ్వర రెడ్డి
ఇద్దరు ఇంటి నెం. 42/24K-15-5A, అమీన్ అబ్బాస్ నగర్ కర్నూలు.

పై నంబరు E.P లో D.H.R. తన యొక్క E.P. మొత్తము రాబట్టుకొనుటకు J.Dr ల స్వాధీనంలో ఉండే లేట్ M. వెంకటేశ్వర రెడ్డి తాలుకు షెడ్యూలు ఆస్తిని జప్తి కోరి అమలు అర్జీ దాఖలు చేసినాడు. ఇందులో 4,5 J.Dr లు అయిన మీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 02-02-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

**SCHEDULE:** The House bearing D.No.42/24K-15/5A, Containing ground floor, I&II floors situated at Ameen Abbas Nagar of Kurnool Town in Sub-Registration District of Kurnool built in Sy.no. 391 of Kallur village in plot no.76 and the house is bounded as follows:
East : House built in plot no. 77,
West : House built in plot no. 75,
North : 40 feet wide road
South : Plot no. 89

**Measurments :**
East to West : 40 feet or 12.19 meters,
North to South : 64 feet or 19.50 meters.
Total Extent : 2560 sq feet or 284.44 sq. yards D.H. Value of the house is Rs. 20,00,000/-

**కోర్టు వారి ఉత్తర్వుల మేరకు**

**తేది : 02-02-2023**

C. లోకేశ్వరయ్య
C. శాంతమూర్తి
పరం న్యాయవాదులు,
కర్నూలు.

---

**మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో**

E.P. NO. 64/ 2022 in O.S. No. 563 / 2013

P. అశోక్ ... D.H.R

-Vs-

P. లక్ష్మీ దేవమ్మ పోతివారసులు

P. చిరంజీవి వగైరా ... J.Drs

**2,3 J.Dr లకు ఆర్డర్ 21 రూలు 66 C.P.C ప్రకారం నోటీసులు**

2. P. వరప్రసాద్ తండ్రి లేట్ P. హనుమంతు
3. P. చిరంజీవి తండ్రి P. హనుమంతు
వ్యాపారం ఇద్దరు ఇంటి నెం. 51/980-177B, ఇందిరాగాంధీ నగర్ కర్నూలు.

పై నంబరు ఇ.పి అమలు అర్జీలో షెడ్యూలు దాఖలా ఆస్తికి వేలం షరతులు నిర్ణయించమని మరియు E.P మొత్తము రాబట్టుకొనుటకు D.H.R అమలు అర్జీ దాఖలు చేసినాడు. ఇందులో 2,3 J.Dr లు అయిన మీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 02-02-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

**SCHEDULE:** Kurnool Division Kallur Sub-Division, Indiragandhi Nagar within the limts of municipal corporation situated in sy.no.772/A1, 772/A2, House bearing no. 51/980-177B, Kurnool with the following boundaries:
East : House bearing D.no. 51/980-177, belongs to Harijana Sudharshanam,
West : House bearing D.no. 51/980-175, belongs to K.P.Bebamma
North : Public Road
South : Joint wall belongs to Rama Rao

**Measurments :**
East to West : 32 feet,North to South: 22 feet
Total Extent of the plot. 704 sq feet or 78.22 sq. yards
**Built up Measurements :** East to West : 30 feet, North to South : 20 feet.
Total area of house : 600 sq feet.
Market Value : Rs.5,00,000/-
Present Value as per certificate issued by the Sub-Registrar Kallur is Rs.18,57,300/-

**కోర్టు వారి ఉత్తర్వుల మేరకు**

**తేది : 02-02-2023**

B.V. రవికాంత రాజు
D.H.R పరం న్యాయవాదులు,
కర్నూలు.

## నారా లోకేష్ పాదయాత్ర విజయవతం కావాలి : టిడిపి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ ఆయన ఆరోగ్యం బావుండాలని నగరంలోని సిద్ధిబుద్ధి వరసిద్ధి వినాయకుని ఆలయంలో తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కర్నూలు పార్లమెంటు టిడిపి అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కర్నూలు అసెంబ్లీ టిడిపి ఇంచార్జ్ టీజీ భరత్, పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయంలో పూజల అనంతరం నారాలోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్భంగా సోమిశెట్టి వెంకటేశ్వర్లు, టిజి. భరత్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈనెల 27 నుంచి పాదయాత్ర చేపడుతున్నారని తెలిపారు. ఈ పాదయాత్ర 400 రోజులపాటు కొనసాగుతుందన్నారు. అనంతరం నగరంలోని శ్రీ రుక్మిణి సమేత శ్రీకృష్ణ మందిరంలో తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు . ఆలయంలో పూజల అనంతరం నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ టెంకాయలను కొట్టారు. కార్యక్రమంలో టిడిపి అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పశుసంవర్ధక శాఖ ఉద్యోగుల కాలమాని ఆవిష్కరణ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

పశుసంవర్ధక శాఖ ఉద్యోగుల 2023 కాలమానిని ఎపిఎన్‌జిఒల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి సిహెచ్.వెంగళ్‌రెడ్డి, వి. జవహర్‌లాల్, సిటీ అధ్యక్షులు కాశన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ రామకృష్ణ రెడ్డిలు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంగల్ రెడ్డి మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓపిఎన్‌జివిఫ్ జిల్లా అధ్యక్షులు జి .వెంకటేశ్వర్లు, కె .దేవరాజు పి.శ్రీరాములు, ఎంఎండి.యూసఫ్, పి.సుధాకర్, లక్ష్మీదేవి, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

# బాధితులకు సత్వర న్యాయం అందేలా చూడాలి

**సమన్వయంతో పని చేయాలి**
**పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పోలీసు అధికారులతో సమీక్ష సమావేశంలో ఎస్‌పి సిద్దార్థ్ కౌశల్**

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

వివిధ కేసుల్లో బాధితులకు సత్వరన్యాయం అందేలా చూడాలని జిల్లా ఎస్‌పి సిద్ధార్థ కౌశల్ అన్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్సు హాలులో డిఎస్‌పి స్థాయి అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్‌తో ఎస్‌పి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 364 ముఖ్యమైన కేసులలో దర్యాప్తులు మొదలు పెట్టినప్పటి నుండి ఆ కేసులు పూర్తి అయ్యేంతవరకు వచ్చే విషయాల పై చర్చించారు. ఆయన మాట్లాడుతూ తీవ్రమైన కేసులలో ముద్దాయిలకు శిక్షపడే విధంగా చూడాలన్నారు. సాక్షులకు ముందే బ్రీఫింగ్ చేయడం , దర్యాప్తులు, చార్జీషీట్లు వేగవంతం చేయాలన్నారు. చార్జీషీట్లు ఫైల్ చేసేటప్పుడు అన్నిరకాల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తీవ్రమైన కేసుల్లో నిందితులకు శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకుంటేనే బాధితులకు సరైన న్యాయం జరుగుతుందన్నారు. కేసుల పరిశోధన పురోగతిని వేగవంతం చేయాలన్నారు. సాక్షులను సరియైన సమయములో కోర్టు ఎదుట హాజరు పరచాలన్నారు. కోర్టులో కేసులు వీగిపోకుండా నిందితులకు శిక్షలు పడేందుకు తీసుకోవలసిన చర్యలు,

త్వరితగతిన దర్యాప్తులు, కేసులు ఫైలింగ్ చేసే విధానం తదితర విషయాలను చర్చించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అడిషనల్ ఎస్‌పి అడ్మిన్ డి.ప్రసాద్, డిప్యూటి డైరెక్టర్ ప్రాసిక్యూషన్ అజకల్, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డిఎస్‌పిలు వెంకటాద్రి, వెంకట్రామయ్య, యుగంధర్‌బాబు, వినోద్‌కుమార్, నాగభూషణం, కెవి మహేష్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, కోర్టు మానిటరింగ్ సిఐ రామయ్య నాయుడు, డిసిఆర్‌బి సిఐ గుణశేఖర్‌బాబు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ ఆధీనంలోనే నిర్వహించాలి

## సిపిఐ ,ఎఐటియుసి సామూహిక దీక్షలు

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ ఆపాలని విశాఖ ఉక్కుకు ప్రభుత్వమే గనులు కేటాయించి పూర్తిస్థాయి సామర్థ్యంతో పరిశ్రమ నడిపించాలని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ల సాధనకు సిపిఐ, ఎఐటియుసి రాష్ట్ర సమితి పిలుపుమేరకు బుదవారం కర్నూలు నగరంలోని ధర్నా చౌక్‌లో 100 మందితో సామూహిక రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. సిపిఐ నగర కార్యదర్శి పి.రామకష్ణారెడ్డి అధ్యక్షతన వహించగా సిపిఐ జిల్లా సహాయకార్యదలు ఎస్ఎన్. రసూల్, ఎస్.మునియప్ప, సీనియర్ నాయకులు జగన్నాథం, మనోహర్, లళితమ్మ , జి.చంద్రశేఖర్ ప్రసంగించారు. వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ దేశ సంపద అయినటువంటి రైల్వే, విమానయాన ,బిఎస్ఎన్ఎల్, పోర్టులను ప్రైవేటీకరణ పేరుతో రిలయన్స్ అంబానీ, ఆదానీలకు ప్రభుత్వ రంగ సమస్యలను అమ్ముతున్నారని విమర్శించారు.

దీక్షలను ఉద్దేశించి మాట్లాడుతున్న జగన్నాథం

మన రాష్ట్రంలో విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే ఉద్యమంలో 36 మంది బలిదానం ద్వారా ఏర్పాటైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ఆదానికి అమ్మడానికి బిజెపి ప్రభుత్వం సిద్ధమైందని దీనికి వ్యతిరేకంగా వివిధ రాజకీయ పార్టీలు కార్మిక సంఘాలు రెండేళ్లుగా ఆందోళన చేస్తున్నా బిజెపి , వైసిపి ప్రభుత్వాలు ఎందుకు ప్రైవేటీకరణ ఆపడం లేదని ప్రశ్నించారు. ఈనెల27న విశాఖపట్నంలో లక్షలాది మందితో జరిగే మహాగర్జన కార్యక్రమానికి ప్రజలు కార్మికులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## పర్యాటకంలో ఉపాధి అవకాశాలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

పర్యాటక రంగంలో అనేక ఉపాధి అవకాశాలు ఉన్నాయని జిల్లా పర్యాటక శాఖ అధికారి పి.విజయ అన్నారు. మంగళవారం నగరంలోని స్థానిక సిల్వర్ జూబ్లీ డిగ్రీ కళాశాలలో పర్యాటక, చరిత్ర శాఖల ఆధ్వర్యంలో జాతీయ పర్యాటక దినోత్సవం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వివి సుబ్రహ్మణ్య కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పర్యాటక శాఖ అధికారి పి.విజయ పాల్గొని మాట్లాడుతూ భారత దేశ జిడిపిలో పర్యాటక రంగం మూడవ స్థానంలో ఉందన్నారు. పర్యాటక కోర్సులను అభ్యసించిన విద్యార్థులకు భవిష్యత్తులో అనేక ఉపాధి అవకాశాలు పొందవచ్చన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి ప్రసాద్ రెడ్డి, అధ్యాపకులు నాగన్న, మెల్లా కృష్ణ, తిరుమలేష్ పాల్గొన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

మాట్లాడుతున్న పర్యాటక అధికారి విజయ

## పభుత్వ భూమిని అక్రమంగా ఆన్‌లైన్ లో చేయడాన్ని రద్దు చేయాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రామకృష్ణ**

ప్రజాశక్తి కర్నూలు హాస్పిటల్

ఓర్వకల్లు మండలం లొద్దిపల్లె గ్రామంలో సర్వేనెంబర్ 209/ఎలో అక్రమంగా ప్రభుత్వ భూమినీ ఆన్‌లైన్ చేసి ఇచ్చిన పాస్ పుస్తకాలను రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రామకృష్ణ మండల కార్యదర్శి నాగన్న డిమాండ్ చేశారు. బుధవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ భూములను అర్హత లేని వారికి ఆన్‌లైన్ పాసుపుస్తకాలు మంజూరు చేసిన అధికారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. లొద్దిపల్లె గ్రామంలో సర్వేనెంబర్ 209/ఎ లో అర్హత లేనివారికి ప్రభుత్వ భూములను ఆన్‌లైన్ చేసి పాస్ పుస్తకాలు మంజూరు చేయటం విడ్డూరంగా ఉందన్నారు. పేదలు బడుగు బలహీన వర్గాలు అనేక సంవత్సరాలుగా భూములు సాగుచేస్తూ జీవనం చేస్తున్నారని వారికి ప్రభుత్వ భూములను ఇవ్వాలంటే అధికారులకు చేతులు రావని అన్నారు. ఎలాంటి అర్హత లేని వారికి మాత్రం చట్టాన్ని దుర్వినియోగం చేసి ఆన్‌లైని చేసి పాసుపుస్తకాలు మంజూరు చేస్తారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు అర్హత లేని వారికి ప్రభుత్వ భూములను ఆన్లైన్ పాస్ పుస్తకాలు పొందిన వారిని గుర్తించి తక్షణమే రద్దు చేయాలన్నారు. అర్హత లేని వారికి భూములను మంజూరు చేసిన అధికారిపైన విచారణ జరిపి వారిని విధులనుండి తప్పించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

## ఉపాధి పనులు కల్పించాలి

ప్రజాశక్తి-తుగ్గలి

తుగ్గలి మండలం మారెళ్ళ గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులు కల్పించాలని వలసల నివారణ అరికట్టాలని పెండింగులో ఉన్న వేతనాలు ఇవ్వాలని కోరుతూ బుధవారం గ్రామ సచివాలయంలో మండల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కమిటీ అధ్యక్షులు రంగస్వామి మాట్లాడుతూ సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని, జా జాబ్ కార్డు లేని వారికి జాబ్ కార్డు ఇవ్వాలని, పెండింగులో ఉన్న వేతనాలు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం సచివాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, కూలీలు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై వృత్తి పన్ను ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి- వెల్దుర్తి

జర్నలిస్టులపై వృత్తి పన్ను ఉపసంహరించుకోవాలని ఎపిడబ్ల్యుజెఎఫ్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎపిడబ్ల్యుజెఎఫ్ ప్రతినిధి బృందం బుధవారం తహసిల్దార్ రాజేశ్వరి కి వినతి పత్రం అందజేశారు. మండల కార్యదర్శి అమీర్ మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టుల పై వాణిజ్య పన్నుల విభాగం వృత్తి పన్ను విధిస్తూ నోటీసులు జారీ చేయడాన్ని ఎపిడబ్ల్యుజెఎఫ్ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. గతంలో రాజంపేటలో జర్నలిస్టులకు వృత్తి పన్ను నోటీసులు జారీ చేశారని, జర్నలిస్టులు ఆందోళన చేయడంతో అప్పుడు ఆ నిర్ణయాన్ని విరమించుకున్నారని చెప్పారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, రాజశేఖర్, మారెన్న, చిన్న, ఈశ్వరయ్య, అశోక్ లు పాల్గొన్నారు.

## గూడూరు నుండి కోడుమూరుకు రహదారి నిర్మించాలి

ప్రజాశక్తి -కోడుమూరు

గూడూరు నుండి చనుగొండ్ల గ్రామం మీదుగా కోడుమూరు వరకు ఉన్న రహదారిని నూతనంగా నిర్మించాలని గూడూరు మండలం చనుగొండ్ల గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు రాస్తా రోకో చేశారు. చనుగొండ్ల సిపిఎం సీనియర్ నాయకులు మాధవ్ కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన రాస్తా రోకో కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జె.మోహన్, చనుగుండ్ల కార్యదర్శి కోటయ్యలు మాట్లాడారు. గూడూరు చనుగొండ్ల కోడుమూరు గ్రామాల మధ్య ఉన్న రహదారి వేసి దాదాపు 30 సంవత్సరాలు అవుతుందన్నారు. గత పది సంవత్సరాలకు పైగా రహదారి పూర్తిగా ధ్వంసం అయిందన్నారు. రోడ్డు పూర్తిగా గుంతల మయం కావడంతో చనిగొండ్ల గ్రామ ప్రజలు ఇటు గూడూరుకు గాని, అటు కోడుమూరుకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గ్రామంలోని గర్భవతులు, బాలింతలు, పేషెంట్లు, ఈ మార్గం గుండా వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో గర్భవతి ప్రసవం కోసం కోడుమూరుకు వెళుతూ రోడ్డు గుంతలమయం కావడంతో ఆమె ఆటోలోనే ప్రసవించారన్నారు. అత్యవసర వేళల్లో గ్రామ ప్రజలు హాస్పిటలకు వెళ్లాలంటే ఈ రోడ్డు మార్గంలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే , అధికారులు, స్పందించి గూడూరు నుండి చనుగొండ్ల మీదుగా కోడుమూరు వరకు రహదారి పనులు వెంటనే చేపట్టాలని లేనిపక్షంలో చనుగొండ్ల గ్రామ ప్రజలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు నాగయ్య, సిఐటియు మండల అధ్యక్షుడు గుంటప్ప, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు రామాంజనేయులు, డివైఎఫ్ఐ మండల నాయకులు రంగడు, రమేష్, మహేష్, ఆటో యూనియన్ నాయకులు రామాంజనేయులు, వెంకటేశ్వర్లు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జెడి సుజాత

## వస్తువుల నాణ్యత పై రాజీ పడొద్దు

ప్రజాశక్తి కర్నూలు కలెక్టరేట్

వస్తువుల నాణ్యత పై రాజీ పడవద్దు అని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ జాయింట్ డైరెక్టర్స్ సుజాత, రమాకాంత్ సాగర్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లో వస్తు నాణ్యత ప్రమాణాలపై బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ పాయింట్ డైరెక్టర్స్ సుజాత, రమాకాంత్ సాగర్ జిల్లా పౌర సరఫరా శాఖ అధికారి రాజా రఘువీర్ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రజలు నిత్యం కొనుగోలు చేసే వస్తువులు, సరుకుల విషయంలో ప్రమాణాలు ఉండాలన్నారు. నిర్దేశిత ప్రమాణాలు లేకపోతే తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు వస్తువు పైన ఐఎస్ఐ ముద్ర ఉన్నదా అనేది గమనించాలన్నారు. వస్తువు తయారీ వివరాలను తెలుసుకోవాలన్నారు. భారతదేశంలో తయారయ్యే వస్తువులకు ఇండియన్ స్టాండర్డ్ నెంబర్స్ కూడా కేటాయిస్తామన్నారు. ఏదైనా అనుమానం ఉంటే గూగుల్ సెర్చ్ చేసి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చన్నారు. అందులో కంపెనీ వివరాలు పూర్తిగా లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్, విద్యాశాఖ, శిశు సంక్షేమ శాఖ, వైద్యం , ఆరోగ్యం శాఖ, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వలసలు నివారించి ఉపాధి చూపండి

పజాశక్తి-పత్తికొండ

జిల్లా వ్యాప్తంగా వేల సంఖ్యలో వ్యవసాయ కూలీలు వలస పోతున్నారని వలసల నివారణకు ప్రభుత్వం, అధికారులు నిర్దిష్ట మైన చర్య తోసుకోగకపోగా చోద్యం చూస్తున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సురేంద్ర విమర్శించారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ పిలుపుమేరకు జిల్లా వ్యాప్తంగా సచివాలయల ముందు ఉపాధి కల్పించాలని ధర్నా కార్యక్రమంలో భాగంగా పత్తికొండ మండల పరిధిలో హోసూరు పత్తికొండ దూదేకొండ చిన్నహుల్తి నలకదొడ్డి గ్రామాలలో వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పెద్దహుల్తి సురేంద్ర, మండల అధ్యక్షుడు దస్తగిరి మాట్లాడుతూ కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలో గత నెల రోజులుగా తీవ్రంగా వలసలు కొనసాగుతున్నాయని కేవలం వ్యవసాయ కూలీల కాకుండా చిన్న సన్నకారు రైతులు పెద్ద ఎత్తున వలసలు పోతున్నారని గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి చూపడంలో ప్రభుత్వం, అధికారులు విఫలమవుతున్నారని విమర్శించారు. ఈ సంవత్సరం అతివృష్టి వలన చాలా తీవ్రంగా వ్యవసాయం దెబ్బతిన్నదని అదేవిధంగా హంద్రీనీవా కాలువకు సరైన నీటి యాజమాన్య పద్ధతులు లేనందువలన పంటలు కూడా సరైన సమయంలో నీళ్లు అందక సరైన వ్యవసాయ పనులు లేక కూలీలు చాలా ఇబ్బందులకు గురవుతూ చాలా ఆవేదనతో గ్రామాలు వదిలి వెళ తున్నారని ఇప్పటికే మండలం నుండి గుంటూరు, బెంగళూరు, హైదరాబాద్, బొంబాయి లాంటి ప్రాంతాలకు వలస వెళ్లారని పేర్కొన్నారు. వలస వెళ్లిన ప్రజలకు సరైన వసతులు సదుపాయాలు లేక ఫుట్ పాత్‌ల మీద నిద్రిస్తూ

భిక్షగాళ్ల మాదిరి జీవనం సాగిస్తున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కారణమైన ప్రభుత్వం కచ్చితంగా మూల్యం చెల్లించుకోక తప్పదని పేర్కొన్నారు. వలసలు నివారణకు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని, అదనపు పని దినాలు కల్పించాలని, 200 రోజుల పని కల్పించి దినసరి వేతనం రూ. 600 వేతనం వచ్చేలా చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కరువు నేపథ్యంలో కేరళ ప్రభుత్వం తరహాలో 14 రకాల నిత్యవసర వస్తువులు ఉచితంగా ఇవ్వాలని కొత్త జాబ్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పని చేసిన పని దినాలకు 8 వారాల బిల్లులు పెండింగులో ఉన్నాయని వెంటనే పెండింగ్ బిల్లులో విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నరసన్న, ఈరన్న, బజ్జులు, గంగన్న, శిఖామణి, బ్రహ్మయ్య, రామలక్ష్మి, అనిత, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న చేదోడు లబ్ధిదారుల ఎంపిక తేదీని పొడిగించాలి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

జగనన్న చేదోడు ఆర్థిక సాయం లబ్ధిదారుల ఎంపిక తేదీని పొడిగించాలని ఎపి రజక వత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి గురు శేఖర్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం కొత్త బస్టాండ్ దగ్గర గల కార్మిక కర్షక భవనంలో రజక వత్తిదారుల సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.గురు శేఖర్, కర్నూల్ ఓల్డ్ సిటీ కార్యదర్శి సిహెచ్. శ్రీనివాసులు మాట్లాడుతూ రజక, నాయి బ్రాహ్మణ, టైలర్ వృత్తిదారులకు మూడో విడత పదివేల రూపాయల జగనన్న చేదోడు ఆర్థిక సహాయంను రాష్ట్ర ప్రభుత్వం సమయం ఇవ్వకుండా ఉన్న ఫలంగా నిన్న ప్రకటించి 26వ తేదీ లబ్ధిదారులను గుర్తించాలని సమయం తక్కువగా ఉన్నందున ఈనెల 30వ తారీకు లబ్ధిదారుల అకౌంట్లో జమ చేసే కార్యక్రమం ఉంటుందని చెప్పడం చాలా దుర్మార్గమన్నారు. దీనిని బట్టి చూస్తుంటే లబ్ధిదారులను తగ్గించే ఒక ప్రయత్నం చేస్తున్నదని, గతంలో ఉన్న కులము సర్టిఫికేట్ లేబర్ సర్టిఫికేట్, ఇన్ కమ్ సర్టిఫికెట్లు చెల్లవని చెప్పి కొత్తగా అన్ని సర్టిఫికెట్లు తీసుకురావాలని చెప్పడం సరైంది కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వృత్తిదారుల పట్ల ఇంత నిరంకుషంగా వ్యవహరిస్తుందన్నారు. మరొక్కసారి ప్రభుత్వం , అధికారులు ఆలోచించి కులము, ఇన్ కమ్ సర్టిఫికేట్ ఇవ్వాలంటే మండల రెవెన్యూ అధికారులు వారం రోజులు సమయం తీసుకుంటారన్నారు. వృత్తిదారులకు న్యాయం చేయాలన్నారు. జగనన్న చేదోడు ఆర్థిక సహాయం షరతులు లేకుండా వృత్తి చేసే వారందరికీ వర్తింపజేయాలని మొదటి విడత, రెండో విడత కొంతమందికి మాత్రమే జగనన్న చేదోడువచ్చిందన్నారు. మూడో విడతనైనా వృత్తి చేసే వారందరికీ వర్తింప చేస్తారని అనుకునే లోపు సమయం ఇవ్వకుండా ఇలా చేయడం చాలా బాధాకరమన్నారు. గత

సమావేశంలో మాట్లాడుతున్న గురుశేఖర్

పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయాలన్నారు. అధికారులు కరెంటు బిల్లులు ఆరునెలలు తీసుకురావాలని, లేబర్ సర్టిఫికేట్ మీసేవ కాకుండా సచివాలయంలోనే చేసుకోవాలని చెప్పడం చాలా సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు వృత్తిదారుల పట్ల దయ చూపించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా చేతివృత్తిదారుల సమీకరించి గత ప్రభుత్వానికి ఏ విధంగా అయితే బుద్ధి చెప్పామో అదేవిధంగా బుద్ధి చెప్తామన్నారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం కర్నూలు న్యూ సిటీ కార్యదర్శి శేషాద్రి, జిల్లా సహాయకార్యదర్శి రవిశంకర్, కర్నూలు న్యూ సిటీ కమిటీ సభ్యులు మద్దిలేటి ,కర్రన్న, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు

## సచివాలయం తనిఖీ

ప్రజాశక్తి-తుగ్గలి

మండల కేంద్రమైన తుగ్గలి సచివాలయంను ఇంచార్జి ఎంపిడిఓ మహబూబ్ బాషా బుధవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది అటెండెన్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు సమయపాలన పాటించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సచివాలయాలలో ఉద్యోగులు ప్రజలకు సేవలు అందించాలన్నారు. ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రజలకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న కాటసాని రాంభూపాల్‌రెడ్డి

## ప్రజలందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, నగర మేయర్ బివై.రామయ్య అన్నారు. కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం కల్లూరు అర్బన్ 20వ వార్డులోని 53వ సచివాలయం బిటిఆర్ నగర్‌లో గడప, గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే, మేయర్ కాలనీలోని ప్రతీ గడపకు వెళ్లి రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న జనరంజక పాలన, అవినీతి రహిత పాలన గురించి ప్రజలకు వివరిస్తూ జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి అందేలా చూడాలని సంబంధిత సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం దాదాపు రూ.30 లక్షల వ్యయంతో వాసవి నగర్, విజయపురి కాలనీలో సిసి రోడ్ల నిర్మాణానికి భూమిపూజ, రూ.50 లక్షల వ్యయంతో ధనలక్ష్మి నగర్ లో సిసి రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే, మేయర్, వార్డ్ కార్పొరేటర్ చేతుల మీదుగా భూమిపూజ నిర్వహించారు. వార్డ్ కార్పొరేటర్ ఎ.నాగలక్ష్మీరెడ్డి, కార్పొరేటర్లు గాజుల శ్వేతారెడ్డి, మిద్దె చిట్టెమ్మ, దండులక్ష్మీకాంత్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ఎరుకలవెంకటేశ్వర్లు, నారాయణరెడ్డి, నాయకులు వైజా బాలచంద్రారెడ్డి, పెద్దపాడుశ్రీధర్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోలు గోపాల్ రెడ్డి, కర్నూలు జిల్లా డిఎబి చైర్మన్ బెల్లం మహేశ్వరరెడ్డి, సుకుమార్, బాబన్న, వెంకటేశ్వరరెడ్డి, బాబురెడ్డి, ఏడు కొండలు, పెద్దన్న, యూనుస్, సాయి, మహేశ్వరరెడ్డి, రంగారెడ్డి సచివాలయ సిబ్బంది, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

## హాథ్‌సే హాథ్ జోడో అభియాన్ యాత్ర పోస్టర్ విడుదల

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్ : హాథ్ సే హాథ్ జోడో అభియాన్ యాత్ర పోస్టర్ ను డిసిసి అధ్యక్షుడు సుధాకర్ బాబు విడుదల చేశారు. బుధవారం కర్నూలు డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజావ్యతిరేక పాలన సాగిస్తున్నారన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించడంలో కూడా జగన్మోహన్ రెడ్డి విఫలమయ్యారన్నారు. రాహుల్ గాంధీ గత సెప్టెంబర్ 7న కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 12 రాష్ట్రాల మీదుగా 150 రోజులు 3571 కిలోమీటర్లు భారత్ జోడోయాత్ర రేపటితో పూర్తవుతుందన్నారు. ఈ పాదయాత్రను స్ఫూర్తిగా తీసుకొని గణతంత్ర దినోత్సవం రోజు నుండి 60 రోజులు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో యాత్రను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. జయప్రదానికి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కర్నూలు నగర కాంగ్రెస్ అధ్యక్షులు జాన్ విల్సన్ ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, డిసిసి ప్రధాన కార్యదర్శి కె. సత్యనారాయణ గుప్త, ముస్లిం మైనార్టీ నగర అధ్యక్షులు ఖాజా హుస్సేన్ నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎస్ ప్రమీల పాల్గొన్నారు.



గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్‌పి

## గణతంత్ర వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

**ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్**

నేడు జరగనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం ముస్తాబయింది. నంద్యాల జిల్లా అయిన తర్వాత మొట్టమొదటిసారిగా గణతంత్ర వేడుకలు జరుగుతున్నాయి ఈ నేపథ్యంలో గణతంత్ర వేడుకలను నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. బుధవారం డిగ్రీ కళాశాల మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామాన్, జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతిలు పరిశీలించారు. మాక్ డ్రిల్ రిహార్సల్ నిర్వహణను కలెక్టర్, జిల్లా ఎస్పీలు కలిసి పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. శకటాలు, వివిధ శాఖల స్టాళ్ల ఏర్పాటు, సాంస్కృతిక కార్యక్రమాలు స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తి ఉట్టి పడేలా శాఖలు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆర్.రమణ, ఏఆర్ అడిషనల్ ఎస్పీ చంద్రబాబు, ఏఆర్ డిఎస్పి సంకురయ్య, ఆర్డీవో, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ అమలే గణతంత్రం

**- ఎందరో మేధావుల కృషి ఫలితం**
**- నేడు గణతంత్ర దినోత్సవం**

**ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి**

భారతదేశానికి బ్రిటీష్ పాలన నుంచి స్వాతంత్ర్యం వచ్చినా మనకుంటూ ఒక రాజ్యాంగం లేకుండా ఉండేది. మన దేశాన్ని మనమే పరిపాలించుకునేందుకు ఒక రాజ్యాంగాన్ని తయారు చేసుకోవాల్సి వచ్చింది. 1950 జనవరి 26న రాజ్యాంగం అమల్లోకి రావడంతో భారతదేశం పూర్తి గణతంత్ర దేశం అయింది. ఎందరో మేధావుల కృషి ఫలితంగానే ఇది సాధ్యమైంది...

భారతదేశ చరిత్రలో 1950 జనవరి 26 భారతీయులందరం గుర్తు పెట్టుకోవాల్సిన అతి ముఖ్యమైన రోజు. 200 సంవత్సరాలపాటు బ్రిటీష్ వారి పరిపాలనలో మగ్గిన మన దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చింది. అప్పటివరకూ మనదేశ పరిపాలనా విధానం పూర్తిగా బ్రిటీష్ రాజ్యాంగం ప్రకారం జరిగేది. వారిని మనదేశం నుంచి వెళ్లగొట్టిన తరువాత మన దేశాన్ని మనమే పరిపాలించుకునేందుకు ఒక రాజ్యాంగాన్ని తయారు చేసుకోవాల్సి వచ్చింది. అలా 1950 జనవరి 26న రాజ్యాంగం నిర్మించబడి డాక్టర్ బాబూ రాజేంద్ర ప్రసాద్ మొట్టమొదటి రాష్ట్రపతిగా భారతదేశం పూర్తి గణతంత్ర దేశం అయ్యింది. ఆ రోజు నుంచి భారతదేశం పూర్తిగా ప్రజా ప్రభుత్వంగా రూపుదిద్దుకుంది. గణతంత్ర రాజ్యం అంటే ప్రజలే ప్రభుత్వము, ప్రభుత్వమే ప్రజలు అని అర్థం. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారత రాజ్యాంగాన్ని తయారు చేసేందుకు ఎంతో మంది మేధావులు, ఎన్నో దేశాల రాజ్యాంగాలను పరిశీలించారు. ఎన్నో రకాల అంశాలతో చాలా కాలంపాటు రాజ్యాంగ ఏర్పాటుకు కృషి చేసి రూపొందించారు. రాజ్యాంగాన్ని తయారు చేసేందుకు డాక్టర్ బాబూ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన రాజ్యాంగ




పరిషత్‌ను ఏర్పాటు చేశారు. 1947 ఆగస్టు 29న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఛైర్మన్‌గా రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఏర్పాటయ్యింది. అనేక సవరణల అనంతరం 1949 నవంబరు 26న భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది. రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల కాలంలో పూర్తి చేసిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా గుర్తింపు పొందింది. ఇలా తయారైన రాజ్యాంగాన్ని 1950 జనవరి 26వ తేదీ నుంచి అమలు జరిపారు. ఆనాటి నుంచి భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించబడింది. అప్పటి నుంచి ఈ రోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నాం.

**మూడు సార్లు రాజ్యాంగ పఠనం...**

డ్రాఫ్టింగ్ కమిటీ ఏర్పడిన తరువాత, 1947 అక్టోబర్ చివరి నుంచి కమిటీ బిఎన్ రావు తయారుచేసిన ముసాయిదాను పరిశీలించడం ప్రారంభించింది. పలు మార్పులు, చేర్పులతో రాజ్యాంగం ముసాయిదాను 1948 ఫిబ్రవరి 21న రాజ్యాంగ సభ అధ్యక్షుడు ఆర్ రాజేంద్రప్రసాద్‌కు సమర్పించింది. ఈ ముసాయిదాలో 315 ఆర్టికల్స్, 8 షెడ్యూల్స్, 18 విభాగాలు ఉన్నాయి. ముసాయిదా కమిటీ రూపొందించిన తొలి డ్రాఫ్ట్‌ను పబ్లిక్‌లో ఉంచారు. దీనిపై అనేక వ్యాఖ్యలు, సూచనలు, సలహాలు, విమర్శలు వచ్చాయి. వీటన్నిటినీ ముసాయిదా కమిటీ నిశితంగా పరిశీలించింది. ఫలితంగా రాజ్యాంగ ముసాయిదాలో మరిన్ని సవరణలు జరిగాయి. 1948 నవంబర్ 4న అంబేద్కర్ రాజ్యాంగం తుది ముసాయిదాను అధికారికంగా రాజ్యాంగ సభలో ప్రవేశపెట్టారు. సభ సభ్యులందరికీ దీని కాపీని అందించారు. అంబేద్కర్ ముసాయిదా గురించి స్థూలంగా ప్రసంగించారు. ఇందులో ఎదురైన వివాదాలను పేర్కొన్నారు. దీన్నే రాజ్యాంగం ప్రథమ పఠనం అంటారు. అనంతరం, రాజ్యాంగ సభ సభ్యులు అందించిన సలహాలు, సూచనలతో రాజ్యాంగాన్ని మరోసారి సవరించారు. 1948 నవంబర్ 15న ద్వితీయ పఠనం ప్రారంభమైంది. రాజ్యాంగం ముసాయిదాలోని ప్రతి ఆర్టికల్‌ను రాజ్యాంగ సభ కూలంకషంగా చర్చించింది. ఈ ప్రక్రియ 1949 అక్టోబర్ 17 వరకు కొనసాగింది. డ్రాఫ్టింగ్ కమిటీ రాజ్యాంగం ముసాయిదాను మళ్లీ రివైజ్ చేసింది. చివరిగా 1949 నవంబర్ 14న తిరిగి రాజ్యాంగ సభలో ముసాయిదాను ప్రవేశపెట్టారు. దీన్ని తృతీయ పఠనం అంటారు. ఈ ముసాయిదాను సభలో ప్రవేశపెట్టినప్పుడు అంబేద్కర్ ప్రసంగిస్తూ, "అసెంబ్లీ ద్వారా నిర్ణయించిన ఈ రాజ్యాంగాన్ని ఆమోదించాలి" అని ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనను రాజ్యాంగ సభ సభ్యులు అంగీకరించారు. ఎట్టకేలకు 1949 నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదం పొందింది. రాజ్యాంగ సభ సభ్యులు అందరూ దీనిపై సంతకం చేశారు. రాజ్యాంగ సభలో ఎక్కువ చర్చలు డ్రాఫ్టింగ్ కమిటీ రూపొందించిన రాజ్యాంగం ముసాయిదాలపైనే జరిగాయి. రాజ్యంగ సభ నిర్వహించిన 166 సమావేశాల్లో 114 ముసాయిదాలపై జరిగినవే. 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం పూర్తిగా అమలులోకొచ్చింది. ముసాయిదా కమిటీ రూపొందించిన రాజ్యాంగం తుది ప్రతిలో మొత్తం 395 ఆర్టికల్స్, 8 షెడ్యూల్స్, 22 భాగాలు ఉన్నాయి. ఇప్పుడు 448 ఆర్టికల్స్, 12 షెడ్యూల్స్, 25 భాగాలు ఉన్నాయి.

## పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

**- నేడు ట్రాక్టర్ ర్యాలీ**
**- జయప్రదం చేయండి : వృకాసం**

**ప్రజాశక్తి - నందికొట్కూరు**

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నందికొట్కూరులోని సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 26న నంద్యాలలో జరిగే ట్రాక్టర్ ర్యాలీ ప్రదర్శనలో కార్మికులు, కర్షకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు బెస్తరాజు, పి వెంకటేశ్వర్లు, వృకాసం జిల్లా నాయకులు పి ఫకీర్ సాహెబ్, సిఐటియు జిల్లా నాయకులు కె భాస్కర్ రెడ్డి, రైతులు రంగస్వామి, నవీన్, తారేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **రుద్రవరం :** వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తున్న ప్రధాని మోడీ విధానాలను వ్యతిరేకించాలని ఎపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి

మాట్లాడుతున్న ఎం.నాగేశ్వరరావు

రామచంద్రుడు కోరారు. రైతాంగ రక్షణ కోసం, మద్దతు ధరలు, ఉచిత విద్యుత్తు, పంటల బీమా, రుణ మాఫీ కోసం నేడు నంద్యాలలో జరుగు ట్రాక్టర్ ర్యాలీ, సభలో రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని చిన్నకంబలూరు, ఎల్లా వత్తుల, శ్రీరంగాపురం, కోటకొండ, రుద్రవరం, పెద్ద కంబలూరు గ్రామాల్లో కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహించారు. కార్యక్రంలో ఎపి రైతు సంఘం జిల్లా నాయకులు జి.శంకర్, మండల నాయకులు, నారాయణ, నాగేష్, మద్దిలేటి, సుదర్శన్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**వైఎస్‌ఆర్ సంపూర్ణ పోషణ**

## మెనూ చార్జీలు పెంచాలి : సిఐటియు

**ప్రజాశక్తి - నంద్యాల రూరల్**

వై ఎస్ ఆర్ సంపూర్ణ పోషణ మెనూ ఛార్జీలు పెంచాలని, ఫేస్ యాప్‌ను రద్దు చేయాలని సిఐటియు నంద్యాల జిల్లా అధ్యక్షులు యేసురత్నం, జిల్లా ఉపాధ్యక్షులు తోట ముద్దులు డిమాండ్ చేశారు. బుధవారం నంద్యాలలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు రూరల్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వి.యేసురత్నం, తోట మద్దులు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నిర్మలమ్మ మాట్లాడారు. అంగన్వాడీ వర్కర్స్‌కు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. ఫేస్ యాప్‌ను రద్దు చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు మౌలిక వసతులు కల్పించాలని కోరారు. లబ్ధిదారులకు ఇచ్చే పౌష్టిక ఆహారము క్వాంటిటీ పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడి వర్కర్స్‌కి ఇచ్చిన వాగ్దానాలు అమలు చేసి రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వమే అంగన్వాడి సెంటర్లకు గ్యాస్ సరఫరా చేసి, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని కోరారు. రాజకీయ నాయకులు సెంటర్లో విజిట్‌ల పేరుతో అంగన్వాడీలను అవమానిస్తున్నారని, వీటిని లేకుండా చేయాలని కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సిడిపిఒ ఉషారాణికి అందజేశారు. కార్యక్రమంలో రమణమ్మ, వెంకటేశ్వరమ్మ, సావిత్రి, లక్ష్మీ నారాయణ, వెంకటమ్మ, రామ చిన్నమ్మ, కైరున్ బి, అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న నాయకులు, అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు

## ఓటరుగా నమోదు చేసుకోవాలి

**- జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి**

**ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్**

ఓటు ప్రజాస్వామ్య పరిరక్షణకు ఆయుధమని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి పేర్కొన్నారు. బుధవారం నంద్యాలలోని ఆర్ఏఆర్ఎస్ వైయస్సార్ సెంటినీరియల్‌లో జాతీయ ప్రత్యేక ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి, డిఆర్ఒ పుల్లయ్య, నంద్యాల నియోజకవర్గ ఇన్చార్జి అనురాధతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఓటు నమోదు చేసుకొని వారందరినీ ఓటర్‌గా నమోదు చేసుకునేలా చూడాల్సిన బాధ్యత బిఎల్ఓలపైన ఉందన్నారు. మారుమూల ప్రాంతాల్లో ఉన్న గిరిజనులు కూడా ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. అనంతరం సీనియర్ సిటిజెన్లను, ట్రాన్ జెండర్స్‌ను జిల్లా జాయింట్ కలెక్టర్ సన్మానించారు. అలాగే 18 నుండి 19 సంవత్సరాల వయస్సు కలిగిన కొత్తగా ఓటరుగా నమోదు చేసుకున్న ఓటర్ల కు ఓటర్ గుర్తింపు కార్డులను అందజేశారు. కార్యకమంలో తహశీల్దార్ నాగమణి, ఎలక్షన్ సెల్ డిప్యూటీ తహశీల్దార్లు, బి.మంజుల, రామనాథ్ రెడ్డి, సీనియర్ సహాయకులు చంద్ర నాయక్, ఎలక్షన్ సెల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **సంజామల :** మండలంలో 13వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని నిర్వహించారు. తహశీల్దార్ మల్లికార్జున రావు, డిప్యూటీ తహశీల్దార్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. **జూపాడుబంగ్లా :** స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో తహశీల్దార పుల్లయ్య యాదవ్ మాట్లాడారు. డిటీ నాగన్న, ఆర్ఐ సి.రంగారెడ్డి, విఆర్ఒలు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు. **పాములపాడు :** తహశీల్దార్ కార్యాలయంలో జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించారు. తహశీల్దార్ రత్న రాధిక, డిటీ వెంకటరమణ, మండల సర్వేయర్ భాస్కర్, విఆర్ఒలు, విఆర్ఏలు, విద్యార్థులు పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ :** 13వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. తహవీల్దార్ రవీంద్ర ప్రసాద్ మాట్లాడారు. అనంతరం ఓటర్ల నమోదులో ఉత్తమ పనితీరు కనబరిచిన సిబ్బందిని సన్మానించారు. కమిషనర్ రమేష్ బాబు, సిఎస్డిటి శేఖర్ రెడ్డి, ఆర్ఐ చంద్రశేఖరయ్య, బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు :** బసిరెడ్డి డిగ్రీ కాలేజ్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, విద్యార్థులతో తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. తహశీల్దార్ రాజశేఖర్ బాబు, లాయర్ సత్యనారాయణ, సూది రెడ్డి శ్రీధర్ రెడ్డి, సూది రెడ్డి రమేష్ రెడ్డి, జాన్ ఎలిషా బాబు, డాక్టర్ సునీత, ఖాజా హుస్సేన్, రఘుపతి రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు. **ప్యాపిలి :** తహశీల్దార్ చంద్రశేఖర్ వర్మ ప్యాపిలిలోని వెంకటేశ్వర డిగ్రీ కాలేజీని సందర్శించి మాట్లాడారు. డిటీ మారుతి, సీనియర్ అసిస్టెంట్ సుధాకర్ రెడ్డి, వీఆర్వో సోమశేఖర్, కార్యాలయ సిబ్బంది, కాలేజీ అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్ :** తహశీల్దార్ ఉమారాణి, డిప్యూటీ తహశీల్దార్ హరిత, ఎంఇఒ కరిముల్లా, ఇఒఆర్‌డి శ్రీనివాసులు ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఆర్ఎస్ సుప్రియ, పంచాయతీ కార్యదర్శి నటరాజ్, విఆర్వోలు యేసు పాదం, విద్యార్థులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్‌ను సన్మానిస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి,డిఆర్ఓ పుల్లయ్య

ఆళ్లగడ్డ : ఉత్తమ పనితీరు కనబరిచిన వలి ని సన్మానిస్తున్న దృశ్యం

కరపత్రాల ద్వారా అవగాహన కల్పిస్తున్న చైర్మన్ సప్తశైల రాజేష్

## సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం : చైర్మన్

**ప్రజాశక్తి - డోన్**

ప్రజల సమస్యలను నేరుగా పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయమని డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అన్నారు. బుధవారం డోన్‌లోని 13వ సచివాలయ పరిధిలో 18, 22, 23 వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు బాధ్యతయుతంగా పని చేయాలన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్‌లు కొట్రికె.హరికిషన్, ఎస్ఎండి జాకీర్ హుస్సేన్, కౌన్సిలర్లు టిఇ.దినేష్ గౌడ్, శరత్ బాబు, మహేశ్వరరెడ్డి, మల్లికార్జున రెడ్డి, సాధిక్, నాగేంద్ర, ఆర్ట్ రమణ, దార హరినాథ్ రెడ్డి, నాయకులు పోస్ట్ ప్రసాద్, రాజవర్ధన్, రైల్వే నాయుడు, ప్రతాప్ రెడ్డి, రమణ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## డ్రిప్ పైపుల చోరీ దొంగలు అరెస్టు

**ప్రజాశక్తి -ప్యాపిలి**

ఈ నెల 10వ తేదీ నుంచి రైతుల పొలాల్లో డ్రిప్ పైపులను కట్ చేసి ఎత్తుకెళ్తున్న దొంగలను అరెస్టు చేసినట్లు సిఐ శ్రీరాములు, ఎస్ఐ నరేష్‌లు బుధవారం తెలిపారు. సిఐ మాట్లాడుతూ పైపు చోరీపై జలదుర్గంలో మూడు కేసులు, ప్యాపిలిలో 2, డోన్ రూరల్‌లో 1 కేసు నమోదు అయిందన్నారు. దర్యాప్తులో భాగంగా జలదుర్గం ఎస్ఐ సిబ్బంది వెహికల్ చెకింగ్ గార్లదిన్నె దగ్గర చేస్తుండగా అనుమానస్పదంగా ఒక బొలెరో వాహనం డ్రిప్ పైపులతో వచ్చింది. వారి తీరు అనుమానస్పదంగా ఉండడం, మందలించగా దొంగతనం చేసి తీసుకెళ్తున్నట్లు ఒప్పుకున్నారని తెలిపారు. మొత్తం 9 మంది కడమకుంట్ల, పసుపుల వాసులని, రూ. 2 లక్షల 50 వేలు విలువ ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం 8 మందిని అరెస్ట్ చేశామని, మరొకరిని అరెస్టు చేస్తామన్నారు. ఈ కేసును ఛేదించిన ఎస్ఐను, సిబ్బందిని సిఐ అభినందించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్లు పాల్గొన్నారు.

పట్టుబడిన డ్రిప్ పైపుల చోరీ దొంగలు

# విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలి

**- సిపిఐ, ఎఐటియుసి నేతలు డిమాండ్**

**ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్**

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ తక్షణమే ఆపాలని, లేకపోతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెబుతామని సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సుంకయ్యలు హెచ్చరించారు. బుధవారం సిపిఐ, ఎఐటియుసి జిల్లా సమితి ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షలకు సిపిఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాద్, ఏఐటియుసి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బాలకృష్ణ అధ్యక్షత వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు. దీక్షలను ప్రారంభించి మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా అనేక లాభాల్లో ఉన్న ప్రభుత్వ సంస్థలన్నీ అంబానీ, ఆదానిలకు కట్టబెడుతూ కార్మికుల కడుపు కొడుతున్నారని విమర్శించారు. గత 650 రోజులుగా విశాఖపట్నంలో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని వేలాది మంది కార్మికులు నిరాహారదీక్ష చేపడుతున్నా కళ్ళున్న గుడ్డివాడిలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరించడం దుర్మార్గమన్నారు. దీక్షలలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్, ఎపి గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి మోటా రాముడు, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సుగుణమ్మ, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్, ఏఐటియుసి, ఎపి సమాఖ్య, ఎపి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్‌నాయకులు పాల్గొన్నారు.

## జగనన్న పాలనకు అడుగడుగునా ఆదరణ : ఎమ్మెల్యే

**ప్రజాశక్తి - నందికొట్కూరు**

జగనన్న సంక్షేమ పాలనకు అడుగడుగునా ఆదరణ లభిస్తోందని ఎమ్మెల్యే ఆర్థర్ అన్నారు. బుధవారం నందికొట్కూరులోని సచివాలయం-2 పరిధిలోనే పగిడ్యాల రోడ్డులో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పర్యటించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ రాజశేఖర్ బాబు, మున్సిపల్ కమిషనర్ పి.కిషోర్, మొల్ల రబ్బాని, మొల్ల జాకీర్ హుస్సేన్, సగినేల ఉషనయ్య, దేశెట్టి శ్రీనివాసులు, డాక్టర్ వనజ, రసూల్, జాన్, శాంతకుమారి, సిఐ విజయభాస్కర్, ఎస్సై ఎన్‌వి.రమణ, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. **నంద్యాల రూరల్ :** నంద్యాల మండలం కొత్తపల్లి గ్రామంలో 81వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎంఎల్‌ఎ శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి నిర్వహించారు. ఆయన ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందచేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి, గ్రామ వైసిపి నాయకులు నరేంద్ర రెడ్డి, శరత్ రెడ్డి, బాల వెంకటరెడ్డి, ఎంపిటీసీ బొజ్జ హరినాథ్ రెడ్డి, వైస్ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, కృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, మంద శ్రీనివాసరెడ్డి, బసవేశ్వర్ రెడ్డి, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా

## వారాబందీ ద్వారానే సాగునీరు : ఇఇ

**ప్రజాశక్తి - బండి ఆత్మకూర్**

తెలుగు గంగ ప్రధాన కాలువ ద్వారా ఆయకట్టుకు వారాబందీ ప్రకారమే సాగునీరు అందించనున్నట్లు తెలుగంగ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు శెట్టి తెలిపారు. బుధవారం తెలుగు గంగ ప్రధాన కాలువ కెనాల్ వర్క్, వాటర్ రెగ్యులేషన్ తదితర అంశాలను తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో ప్రస్తుతం నీటిమట్టం 10.743 టిఎంసిలుగా ఉందని, సిద్దాపురం లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 90 క్యూసెక్కులు, వన్‌ఆర్ తూము ద్వారా 60 క్యూసెక్కులు, 1ఎల్ ద్వారా 30 క్యూ విడుదల చేస్తున్నట్లు చెప్పారు. నీటి వనరులను లెక్కించి వారాబంది ప్రకారం సాగునీరు అందిసామన్నారు. ఒకటో బ్లాక్ నుండి 30వ బ్లాక్ వరకు పంటలు సాగు చేశారని, నంద్యాల జిల్లా బార్డర్ వరకు సాగునీరు అందించాల్సి ఉందన్నారు. రైతులు ఈ విషయాన్ని అవగాహన చేసుకోవాలన్నారు.

మాట్లాడుతున్న ఇఇ

## మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలి : చైర్మన్

**ప్రజాశక్తి - ఆత్మకూరు**

ఆత్మకూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రతి సభ్యుడు సహకరించాలని చైర్మన్ డాక్టర్ ఆసియా కోరారు. బుధవారం ఆత్మకూరు మున్సిపాలిటీ సాధారణ సమావేశం చైర్మన్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో మొత్తం 12 అజెండా అంశాలపై సభ్యులు చర్చించారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో గుర్తించిన సమస్యలను పరిష్కరించేందుకు సచివాలయానికి 20 లక్షల రూపాయలు చొప్పున పనులు కేటాయిస్తూ చేసిన తీర్మానాలను సభ్యులు ఆమోదించారు. వారపు సంత మార్కెట్, కూరగాయల మార్కెట్, బస్టాండ్ ఫీజులు, చిన్న కబేలా, పెద్ద కబేలా, చేపలు, చికెన్ అమ్మకాలు సంబంధించిన 2023-24 వేలాలు వేసేందుకు ఆమోదించారు. 15వ ఆర్థిక నిధులు 2020-21 గ్రాంట్‌కు సంబంధించి టెండర్లు తక్కువ వేసిన కె.పార్వతమ్మకు పనులు అప్పగించేందుకు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. రాబోయే కాలనీ దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడి నివారించేందుకు, పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు మూడు బోర్లను ఎనిమిది వేల రూపాయలు చొప్పున లీజుకు తీసుకునేందుకు సభ్యులు ఆమోదించారు. ఈ కౌన్సిల్ సమావేశంలో పనులు ఆమోదాల కోసం తప్ప ప్రజా సంక్షేమ పథకాలు, సమస్యలను ప్రశ్నించే కౌన్సిలర్ లేకపోవడం విచారకరమని పట్టణ ప్రజలు విమర్శిస్తున్నారు. సమావేశంలో కమిషనర్ శ్రీనివాసరావు. కౌన్సిలర్లు విజయ్ చౌదరి, సుల్తాన్, మారుబోతుల విజయ్, హరి, బోయ లక్ష్మమ్మ, బోయ పార్వతి, పాణ్యం పార్వతి, సుందరమ్మ, ప్రకాష్ రావు, రంగస్వామి, కో ఆప్షన్ సభ్యుడు ఎంఎ రషీద్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చైర్మన్ డాక్టర్ ఆసియా

## ఎస్‌జిఎఫ్ త్రో బాల్ పోటీల లోగో ఆవిష్కరణ

**ప్రజాశక్తి - నంద్యాల**

నంద్యాల పట్టణంలోని శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో 66వ స్కూల్ గేమ్స్ ఇంటర్ డిస్టిక్ యు-14 బాలుర, బాలికల త్రోబాల్ స్టేట్ ఛాంపియన్షిప్ లోగోను శ్రీ గురు రాఘవేంద్ర ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ చైర్మన్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13 జిల్లాల నుంచి 400 మంది క్రీడాకారులు, 50 మంది అఫీషియల్స్, 70 మంది వ్యాయామ ఉపాధ్యాయులు వచ్చి ఇక్కడ పోటీలను విజయవంతం చేస్తున్నారని అన్నారు. క్రీడాకారులకు భోజనం వసతి, అకామిడేషన్ కల్పిస్తున్నామని తెలిపారు. గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ డైరెక్టర్ మౌలాలిరెడ్డి, గురురాజా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 28, 29, 30 తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ క్రీడాపోటీలు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎపి సిఎం కప్ స్టేట్ కోఆర్డినేటర్ ఏపీ రెడ్డి, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి పివి రమణారెడ్డి, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగరాజు, త్రో బాల్ టోర్నమెంట్ ప్రతినిధులు సుబ్బారావు, రాజశేఖర్, హెచ్ఎం వీరయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిబిసి డాక్యుమెంటరీ రద్దు సరైంది కాదు

**ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్**

కేంద్ర ప్రభుత్వం బిబిసి డాక్యుమెంటరీని ట్విట్టర్, యూట్యూబ్ ఛానల్‌లో రద్దు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆవాజ్ జిల్లా కార్యదర్శి మస్తాన్ వలి బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గుజరాత్ గోద్రాలో జరిగిన వాస్తవ సంఘటనలను వివరిస్తూ, నరేంద్ర మోడీ చేసిన అఘాయిత్యాలను డాక్యుమెంటరీలో వివరించారని, దీనిని ఎందుకు రద్దు చేస్తున్నారో దేశ ప్రజలకు వివరించాలన్నారు.

## ఇన్నర్ వీల్ క్లబ్ సేవలు ప్రశంసనీయం

**ప్రజాశక్తి-డోన్**

డోన్ ఇన్నర్ వీల్ క్లబ్ సేవలు ప్రశంసనీయమని జిల్లా ఇన్నర్ వీల్ క్లబ్ చైర్మన్ మాధవి దేవి అన్నారు. బుధవారం డోన్ ఇన్నర్ వీల్ క్లబ్‌ను ఆమె సందర్శించారు. డోన్ ఇన్నర్ వీల్ క్లబ్ చేసిన కార్యక్రమాలను ఆమె పరిశీలించారు. భవిష్యత్తులో ఇంకా ఎలా ముందుకు వెళ్లాలి, ప్రణాళికల గురించి సభ్యులకు వివరించారు. అనంతరం ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యురాలికి శ్రీమంతం చేశారు. కార్యక్రమంలో ఇనర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు ఆర్‌టిసి ఆర్ఎ శాంతి, సుమిత్ర, సుజాత, షాలిని, శారద, పద్మ, కె పద్మ, సరోజమ్మ, మంజుల, సుస్మిత, శారద, శైలజ, సరళ, విమాలమ్మ, లక్ష్మి ఉమ, అనంత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఇన్నర్ వీల్ క్లబ్ చైర్మన్ మాధవి దేవిని సన్మానిస్తున్న డోన్ సభ్యులు

పార్వేట ఉత్సవాల్లో పాల్గొన్న బలిజ సంఘం అధ్యక్షుడు శెట్టి విజయ్ కుమార్ తదితరులు

## ఆలమూరులో కొనసాగిన పార్వేట ఉత్సవాలు

**రుద్రవరం :** మండలంలోని ఆలమూరు గ్రామంలో బుధవారం అహోబిల లక్ష్మీ నరసింహ స్వామి పారవేట ఉత్సవాలు రెండవ రోజు కొనసాగాయి. గ్రామంలోని పలు వీధుల్లో తెలుపులపై కొలువైన అహోబిల లక్ష్మీ నరసింహ స్వామికి గ్రామస్తులు ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆనవాయితీ ప్రకారం స్వామి వారికి బలిజ సంఘం అధ్యక్షుడు శెట్టి విజయ్ కుమార్, ఆయన సతీమణి లక్ష్మి, బలిజ సంఘం ఉపాధ్యక్షుడు గూడూరు సంజీవరాయుడు, పలువురు బలిజ సంఘం నాయకులు పూజలు నిర్వహించారు.

## భారీగా తరలివెళ్లిన టిడిపి నాయకులు

**చాగలమర్రి:** కడప జిల్లాకు విచ్చేస్తున్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్‌కు స్వాగతం పలికేందుకు మాజీ మంత్రి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమా అఖిల ప్రియ ఆధ్వర్యంలో నాయకులు టోల్ ప్లాజా వద్ద భారీ ఎత్తున కడపకు వెళ్లారు. నారాలోకేష్ చేపడుతున్న యువగళం కార్యక్రమాన్ని అందరు జయప్రదం చేయాలని వారు తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు ముల్లా అన్సర్‌బాషా, నాయకులు కొలిమి హుసేన్‌వళి, షరీఫ్ మాబాషా, హనీఫ్, ఖలీల్, గఫార్, టైలర్ ఖాధర్, సున్నీ, జెట్టి నాగరాజు, షబ్బీర్, శ్యాబుల్, అబ్దుల్లా, నాగూర్, అజీం, ఇర్షాద్, నూరుబాషా తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్‌ఆర్ బీమా అందజేత

**బేతంచెర్ల :** మండలంలోని రహిమాన్‌పురం గ్రామంలో కంచిపోగు నాగరాజు బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడి కుటుంబానికి వైయస్సార్ బీమా పథకం కింద రూ. 10 వేలు గ్రామ సర్పంచి ప్రమీలమ్మ, పంచాయతీ కార్యదర్శి రంగస్వామి అందజేశారు. నాయకులు శ్రీనాథ్ రెడ్డి, భరత్ రెడ్డి, హరీష్ రెడ్డి, ప్రకాష్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతువాణి క్యాలెండర్ ఆవిష్కరణ

**డోన్ :** ఎపి రైతు సంఘం, ఎఐకెఎస్ రైతువాణి 2023 క్యాలెండర్‌ను సిఐ శేషయ్య బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షులు కోయలకొండ నాగరాజు మాట్లాడుతూ రైతు వాణి క్యాలెండర్ రైతుల కష్టాలకు సూచికగా ఉందన్నారు. రైతుల కష్టాలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలన్నారు. గురువారం నంద్యాల పట్టణంలో జరిగే ట్రాక్టర్, బైకు, నిరసన ర్యాలీ జయప్రదం కోసం డోన్ మండలం నుండి అధిక సంఖ్యలో రైతులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు నాగ మద్దయ్య, సీఐటీయూ పట్టణ, మండల అధ్యక్షులు నక్కి శ్రీకాంత్, బాస్కర్ రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహిమాన్, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు షమీం బేగం, అవాజ్ జిల్లా కార్యదర్శి అక్బర్ బాష, రైతు లక్ష్మన్న, తిమ్మన్న, రాముడు రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతు వాణి క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న డోన్ సిఐ శేషయ్య

# రామకృష్ణ విద్యార్థుల విజయఢంకా

**ప్రజాశక్తి - నంద్యాల**

పంజాబ్ రాష్ట్రం జలంధర్ జిల్లాలోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ (ఎల్‌పియు)లో జరుగుతున్న ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ షటిల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ ఉమెన్ 2022-23 పోటీలలో రామకృష్ణ డిగ్రీ కాలేజ్ (ఆర్‌యు) విద్యార్థులు తృతీయ స్థానాన్ని సాధించి విజయఢంఖా మోగించారని, జిల్లా, రాష్ట్రానికే గర్వకారణంగా నిలిచారని కళాశాల డైరెక్టర్ జి. హేమంత్ రెడ్డి తెలిపారు. బుధవారం విజేత విద్యార్థులను శ్రీ రామకృష్ణ విద్యా సంస్థల అధినేత ప్రొఫెసర్ జి.రామకృష్ణ రెడ్డి, ఆర్‌యు వైస్ చాన్సలర్ ఆనంద రావ్, ఫిజికల్ డైరెక్టర్ రవి కిషోర్ అభినందించారు. ఈ సందర్భంగా ఆర్‌యు వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఎ.ఆనంద రావ్ మాట్లాడుతూ క్రీడాకారులను ముందుండి నడిపించి ఈ గెలుపులో కీలక పాత్ర పోషించిన కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. హేమంత్ రెడ్డిని, అందుకు కావాల్సిన అన్ని సహాయ సహకారాలను అందించిన కళాశాల అధినేత ప్రొఫెసర్ జి. రామకృష్ణారెడ్డిని అభినందించారు. కళాశాల అధినేత ప్రొఫెసర్ జి. రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ కఠోర దీక్షతో కూడిన శిక్షణ, సాధించాలనే తపన ఉంటే ఉన్నత స్థానాలు అధిరోహించగలమనే విషయాన్ని రామకృష్ణ విద్యాసంస్థల విద్యార్థులు మళ్లీ రుజువు చేశారన్నారు. ఈ గెలుపుతో ఖేలో ఇండియాకు అర్హత సాధించారని హర్షం వ్యక్తం చేశారు. పై పోటీల్లో 16 యూనివర్సిటీల క్రీడాకారులు పాల్గొనగా నాలుగు టీంలు మాత్రమే మొదటి నాలుగు స్థానాలలో నిలిచాయి. ఫస్ట్ ప్లేస్ జైన్ యూనివర్శిటీ, సెకండ్ ప్లేస్ ఢిల్లీ యూనివర్శిటీ, థర్డ్ ప్లేస్ రాయలసీమ యూనివర్సిటీ, ఫోర్త్ ప్లేస్ అడమస్ యూనివర్శిటీలు మొదటి నాలుగు స్థానాలలో నిలిచాయి.

3వ స్థానం సాధించిన క్రీడాకారులను అభినందిస్తున్న డైరెక్టర్ హేమంత్ రెడ్డి

# నిరంతరంగా మంచినీటి సరఫరా చేయాలి : ఇఒ

**ప్రజాశక్తి - శ్రీశైలం**

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భక్తులకు అంతరాయం లేకుండా మంచినీటి సరఫరా అందజేయాలని దేవస్థానం కార్యనిర్వహణాధికారి లవన్న సంబంధిత అధికారులకు సూచించారు. ఫిబ్రవరి 11వ తేదీ నుండి 21వ తేదీ వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు భక్తుల సౌకర్యార్థం చేస్తున్న ఏర్పాట్లలో భాగంగా బుధవారం ఇంజనీరింగ్ అధికారులతో కలిసి రక్షిత మంచినీటి సరఫరా కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రానికి లక్షల్లో వచ్చే భక్తజనానికి తాగునీరు అందించడంలో ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సూచించారు. ఎప్పటికప్పుడు నీటి క్లోరినేషన్ ప్రక్రియపై శ్రద్ధ కనబరచాలన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా నీటి సరఫరా చేయాలని సూచించారు. నీటి కాలుష్యం వల్ల ఏర్పడే రోగాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట్ల నీటి ట్యాంకులను ఏర్పాటు చేయాలన్నారు. ఫిల్టర్ బెడ్ క్షేత్ర పరిధిలోని శివగంగా జల ప్రసాదాల ప్లాంట్లను పరిశీలించారు. క్షేత్ర పరిధిలోని శివగంగా జల ప్రసాదాల ప్లాంట్లను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ ఉండాలని సూచించారు. ప్లాంట్ల వద్ద నీటిని వధా కాకుండా ఉండే విధంగా మరమ్మతులు చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేశ్వరరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు నరసింహారెడ్డి, చంద్రశేఖర్ శాస్త్రి, మల్లికార్జున ప్రసాద్, ప్రజా సంబంధాల అధికారి టి శ్రీనివాస్, పి.వెంకటేశ్వర్లు, శానిటేషన్ విభాగం పర్యవేక్షకులు, నీటి విభాగపు పర్యవేక్షకులు వి రాజేశ్వరరావు మరియు రంగప్రసాద్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఇఒ

# వైసిపిని వచ్చే ఎన్నికల్లో చిత్తుగా ఓడించండి : టిడిపి

**ప్రజాశక్తి - బేతంచర్ల**

వచ్చే ఎన్నికలలో వైసిపిని చిత్తు చిత్తుగా ఓడించాలని టిడిపి డోన్ నియోజకవర్గం ఇన్చార్జి ధర్మవరం సుబ్బారెడ్డి, మండల కన్వీనర్ ఉన్నం యల్ల నాగయ్య అన్నారు. బుధవారం బేతంచర్లలోని 7వ వార్డులో శ్రీనగర్ కాలనీ, సరస్వతి శిశుమందిర్ కాలనీలలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. వారు గడపగడపకు వెళ్లి వైయస్సార్ జగన్ నిరంకుశ పరిపాలనను వివరిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి, ఉన్నం చంద్రశేఖర్ చౌదరి, ఉన్నం సుధాకర్ చౌదరి, రమేష్ రెడ్డి, మాధవ్, ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు రవీంద్ర నాయక్, తిరుమలేష్ చౌదరి, కానాల అంజి, జవాజి వెంకటేశ్వర్లు, బుగ్గాలపల్లి రమేష్, నంద్యాల మధు, సిమెంట్ నగర్ వాసు, మద్దిలేటి, కౌన్సిలర్ రామంజి, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

# నేడు వసంత పంచమి

**- కొలనుభారతి క్షేత్రంలో వేడుకలకు సర్వం సిద్ధం**

**ప్రజాశక్తి - కొత్తపల్లి**

నల్లమల్ల అడవుల్లో వెలసిన కొలనుభారతి క్షేత్రంలో నేడు వసంత పంచమి వేడుకలు ఘనంగా జరగనున్నాయి. ఈ వేడుకలకు సర్వం సిద్ధమైనట్లు ఈవో మోహన్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వసంత పంచమి వేడుకలకు దాదాపు 20 నుంచి 25 వేల మంది భక్తులు పాల్గొనే అవకాశం ఉందన్నారు. భక్తుల కోసం క్యూలైన్లు, ఫ్లవర్ డెకరేషన్, పెండల్స్, సేమియానాలు, మహిళా భక్తుల కోసం దుస్తుల మార్పిడి గదులు, మరుగుదొడ్లు, తాగునీరు అన్ని సౌకర్యాలు కల్పించామని చెప్పారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే చిన్నారుల కోసం ప్రత్యేకంగా అక్షరాభ్యాసం కౌంటర్లను ఏర్పాటు చేశామన్నారు. 12 మంది పురోహితులను ఏర్పాటు చేశామన్నారు. భక్తులందరికీ ఉచిత అన్నదాన కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఉదయం 6 గంటలకు శ్రీశైలం దేవస్థానం నుంచి తీసుకువచ్చిన పట్టు వస్త్రాలను నందికొట్కూరు ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ శ్రీశైలం దేవస్థానం ఈవో చేతుల మీదుగా సరస్వతి అమ్మవారికి సమర్పిస్తారని తెలిపారు.

**కొలనుభారతి క్షేత్రానికి ఇలా చేరుకోవాలి..**

రాష్ట్రంలో ఏకైక సరస్వతి దేవాలయం కొలనుభారతి క్షేత్రం. ఈ క్షేత్రానికి భక్తులు చేరుకోవాలంటే కర్నూల్, నంద్యాల నుంచి ఆర్టీసీ బస్సుల ద్వారా ఆత్మకూరు చేరుకోవాలి. అక్కడి నుంచి కొత్తపల్లి మండలం మీదుగా శివపురం గ్రామం చేరుకోవాలి. అక్కడి నుంచి కొలనుభారతి క్షేత్రానికి చేరుకోవాలి. కర్నూల్ నుంచి వచ్చే భక్తులు సొంత వాహనాల్లో వస్తే పాములపాడు మీదుగా చెలిమిల్ల, కొత్త మాడుగు,ల లింగాపురం గ్రామాల మీదుగా శివపురం చేరుకోవాలి. అక్కడి నుంచి కొలనుభారతి క్షేత్రానికి చేరుకోవచ్చు.

ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సేమియాలు

పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న డివిజన్ పంచాయతీ అధికారి

## పరిశుభ్రతపై అవగాహన కల్పించాలి

**పగిడ్యాల :** గ్రామీణ ప్రాంత ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని ఆత్మకూర్ డివిజన్ పంచాయతీ అధికారిని కవిత కార్యదర్శులకు, ఆరోగ్య సిబ్బందికి సూచించారు. బుధవారం పగిడ్యాల గ్రామ పంచాయతీని సందర్శించారు. అనంతరం పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గ్రామంలోని ప్రతి ఒక్కరికీ సూచనలు ఇచ్చి అవగాహన కల్పించాలన్నారు. చెత్తను ఎప్పటికప్పుడు తోపుడు బండ్ల ద్వారా తొలగించాలన్నారు. రాబోయో వేసవిని దృష్టిలో ఉంచుకుని గ్రామాలలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకట రమణ, కార్యదర్శి ఉపేంద్రరెడ్డి, సర్పంచు పెరుమాళ్ళ శేషన్న తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ప్లాస్టిక్ నిషేధం

**- టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశంలో కమిషనర్**

**నంద్యాల కలెక్టరేట్ :** నేటి నుండి ప్లాస్టిక్ బ్యాగ్‌లు, కవర్ల నిషేధం అమలులోకి వస్తుందని, పట్టణంలో నిషేధం పక్కాగా అమలు జరిగేలా చూడాలని మునిసిపల్ కమిషనర్ సి.రవిచంద్రారెడ్డి టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులను ఆదేశించారు. బుధవారం మునిసిపల్ కార్యాలయంలో మునిసిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, అసిస్టెంట్ కమీషనర్ వెంకట దాస్ మునిసిపల్ డిఈ మధు కుమార్‌తో కలిసి ప్లాస్టిక్ బ్యాన్ టాస్క్ ఫోర్స్ కమిటీ వార్డ్ అడ్మిన్ సెక్రెటరీ, ప్లానింగ్ సెక్రెటరీ, శానిటరీ సెక్రటరీ, మహిళ పోలీస్‌లతో అత్యవసర సమావేశం నిర్వహించారు. పట్టణంలో ప్లాస్టిక్ అమలు కాకుండా పటిష్ట నిఘా ఉంచాలని కమిషనర్ సూచించారు. అంగళ్ళల్లో, చికెన్ సెంటర్‌లో ప్లాస్టిక్ వినియోగిస్తే చర్యలు తప్పవని, భారీ జరిమానా విధించాలని సిబ్బందిని ఆదేశించారు.

## గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి : ఎంపిడిఒ

**పగిడ్యాల :** మండలంలోని జగనన్న కాలనీలలో నిర్మిస్తున్న ఇండ్లను త్వరగా పూర్తి చేయించాలని ఎంపిడిఒ వెంకటరమణ హౌసింగ్ సిబ్బందికి, ఇంజనీర్లకు ఆదేశించారు. బుధవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో జగనన్న ఇండ్ల నిర్మాణంపై సమీక్ష సఆవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడారు. ప్రతి గ్రామంలోని లబ్ధిదారుల ఇండ్ల వద్దకు వెళ్లి నిర్మాణాలు పూర్తి చేయించేలా అవగాహన కల్పించాలన్నారు. ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించని లబ్దిదారులకు ప్రతేకగా అవగాహన కల్పించి నిర్మాణాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ భారతి, హౌసింగ్ ఎఇ జ్యోతి, అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు. **మహానంది :** జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని తాసిల్దార్ జనార్దన్ శెట్టి తెలిపారు. మండలంలోని గాజులపల్లె గ్రామంలోని సచివాలయం-1లో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. వైసిపి నాయకులు కొండా మధుసూదన్ రెడ్డి, ఎంపిడిఒ శివ నాగజ్యోతి, హౌసింగ్ ఏఈ వాసుదేవుడు, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఎపిజిబి ద్వారా మెరుగైన సేవలు

**జుపాడుబంగ్లా :** ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ద్వారా ఖాతాదారులకు మెరుగైనసేవలు అందిస్తున్నట్లు ఆ బ్యాంకు మేనేజర్ మధుసూదన్ పేర్కొన్నారు. బుధవారం పారుమంచాల ఏపీజీ బ్యాంకు బ్రాంచ్ ఆధ్వర్యంలో బ్యాంకుపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంద్భంగా మేనేజర్ మాట్లాడుతూ రైతులకు, డ్వాక్రా మహిళలకు రుణాలు ఇస్తున్నామన్నారు. తక్కువ వడ్డీకి ఇచ్చే రుణాలను సకాలంలో చెల్లించాలని కోరారు.

## 28న చలో సిద్దేశ్వరం

**ప్రజాశక్తి - నందికొట్కూరు**

ఊయల బ్రిడ్జి వద్దు బ్రిడ్జి కం బ్యారేజీ ముద్దు అని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పిలుపుమేరకు ఈ నెల 28న చేపట్టే చలో సిద్దేశ్వరం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాయలసీమ స్టీరింగ్ కమిటీ సభ్యులు గూడూరు రవికుమార్ రెడ్డి కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత 75 సంవత్సరాలుగా రాయలసీమ వాసులకు అన్యాయం జరుగుతూనే ఉందన్నారు. ఉయ్యాల బ్రిడ్జి వద్దు బ్యారేజ్ కం బ్రిడ్జి కావాలని రాయలసీమ ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు అందరూ పార్టీలకు అతీతంగా చలో సిద్దేశ్వరంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో గూడూరు శివారెడ్డి, సాయి మహేష్, సురేష్, రాంబాబు, శ్రీకాంత్, కృష్ణ, యాదవ్, నాగరాజు, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు. **మహానంది :** మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 28న జరిగే చలో సిద్దేశ్వరం కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఎపి బిసి సంక్షేమ సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు వై. నాగశేషు కోరారు. మహానంది మండలం గాజులపల్లి గ్రామంలో రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో రైతులు, ప్రజా సంఘాల నాయకుల సమావేశం జరిగింది. రైతులు, స్టీరింగ్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## సమయపాలన తప్పనిసరి : ఎంపిడిఒ

**ప్రజాశక్తి - రుద్రవరం**

ఆయా సచివాలయాలలో సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలని ఎంపిడిఒ మధుసూదన రెడ్డి తెలిపారు. బుధవారం రుద్రవరంలోని ఎర్రగుడిదిన్నె శివాలయమును ఆయన తనిఖీ చేశారు. అలాగే గృహ నిర్మాణాలు, లేఅవుట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవాలంటీర్లు వారంలో మూడుసార్లు బయోమెట్రిక్ హాజరు వెయ్యాలని సూచించారు. ఈ సర్వీసులు, సచివాలయంకు సంబంధించిన మిగతా విషయాలపై తగు సూచనలు జారీ చేశారు. పారిశుధ్య పనులు మెరుగుపరచాలని, ఇంటి పన్నులు బకాయిలను త్వరగా వసూలు చేయాలని ఆదేశించారు. ఆయన వెంట ఆర్డబ్ల్యూసీ ఏఈ ప్రమోద్, హౌసింగ్ డిఈ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి జయరాముడు, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, ఇంజనీర్ అసిస్టెంట్, పవన్, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, వాలంటీర్లు ఉన్నారు.

## విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత : ఎమ్మెల్యే

**ప్రజాశక్తి - నందికొట్కూరు**

విద్య, వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే ఆర్థర్ పేర్కొన్నారు. బుధవారం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాయుడు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నందికొట్కూరు ఎమ్మెల్యే తొగురు ఆర్థర్, మున్సిపల్ కమిషనర్ పి.కిషోర్, ఎంపీడీవో శోభారాణి,పట్టణ ఎస్సై ఎన్.వి రమణ హాజరయ్యారు ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాయుడు మాట్లాడారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, జువ్వాజి సుంకన్న గౌడ్ సేవా సమితి అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు

**- ఓర్వలేక ప్రతిపక్ష నాయకుల విమర్శలు**

**- అభివృద్ధిపై మాజీ ఎమ్మెల్యేకు ఎమ్మెల్యే సవాల్**

**ప్రజాశక్తి - బనగానపల్లె**

కోట్లాది రూపాయలతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ప్రతిపక్ష నాయకులు ఓర్వలేక తప్పుడు విమర్శలు చేస్తున్నారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి విమర్శించారు. బుధవారం పట్టణంలోని స్టేట్ బ్యాంక్ రోడ్డులో రూ.40 లక్షలతో వేసిన సిసి రోడ్డును, రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయం-2ను, కోటి 20 లక్షలతో నిర్మించిన ఎంపీడీవో కార్యాలయం నూతన భవనాన్ని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. వైసిపి పాలనలో జరిగిన అభివృద్ధి, టిడిపి పాలనలో జరిగిన అభివృద్ధిపై తాము బహిరంగ చర్చకు సిద్ధమని మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డికి సవాల్ విసిరారు. ప్రతిపక్ష నాయకులు ఎలాంటి అభివద్ధి జరగడం లేదని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించేందుకు పట్టణంలో 100 పడకల వైద్యశాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. కోటి 20 లక్షలతో షాదిఖానాను మంజూరు చేశామని, త్వరలో పనులను ప్రారంభించనున్నట్లు చెప్పారు. పట్టణ చివర బైపాస్ రోడ్డును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రజలకు మేలు చేసే నాయకులను వచ్చే ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు కాటసాని ప్రసాద్ రెడ్డి, అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేషి రెడ్డి, మండల కన్వీనర్ గుండం నాగేశ్వరరెడ్డి, పంచాయతీరాజ్ డిఇ నాగ శ్రీనివాసులు, ఎంపీడీవో శివరామయ్య తహసిల్దార్ రామకృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ డీఈ ఉమాకాంత్ రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ వెంకటరమణ ,ఈవో ఖలీల్, ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ ఖైర్, ఎంపీపీ మానసవీణ, జడ్పిటిసి లక్ష్మీసుబ్బమ్మ ,ఉప మండల అధ్యక్షురాలు మంగవరపు లక్ష్మీదేవి, మార్కెట్ యార్డ్ చైర్మన్ దీవెనమ్మ, వైస్ చైర్మన్ సన్నల జనార్దన్ రెడ్డి, పట్టణ సర్పంచి ఈసారి ఎల్లమ్మ, యాగంటి దేవస్థానం చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, వైసిపి నాయకులు డాక్టర్ మహ్మద్ హుస్సేన్, అబ్దుల్ ఫైజ్, బండి బ్రహ్మానంద రెడ్డి, జిల్లెల్ల శివరామిరెడ్డి, శంకర్ రెడ్డి, కుమ్మరి సురేష్ కుమార్, పాతపాడు వెంకటేశ్వర రెడ్డి, తిమ్మాపురం సురేష్ రెడ్డి, జోలాపురం తిరుపాల్, ఇల్లూరు కొత్తపేట సర్పంచ్ వెంకటరమణ, తమ్మడపల్లె సర్పంచి వెంకటరామిరెడ్డి, కాంట్రాక్టర్లు కొవ్వూరు మద్దయ్య, గౌండ కంబగిరి తదితరులు పాల్గొన్నారు.

**జగన్ పాలనలోనే అభివృద్ధి సాధ్యం : జిల్లా పరిషత్ చైర్మన్**

ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలనలోనే అభివృద్ధి సాధ్యమని జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పేర్కొన్నారు. జిల్లాలో బనగానపల్లె నియోజకవర్గం అన్ని రంగాలలో ముందంజలో ఉన్నట్లు తెలిపారు.

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

# పొంచి ఉన్న విద్యుత్ ప్రమాదం

**- బి.నాగిరెడ్డిపల్లిలో కిందకు వేలాడుతున్న తీగలు**

**- భయాందోళనలో గ్రామస్తులు**

**ప్రజాశక్తి - రుద్రవరం**

మండల పరిధిలోని బి నాగిరెడ్డిపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల సమీపంలో విద్యుత్ తీగలు కిందికి వేలాడుతూ ప్రమాదకరంగా మారాయి. ఆ దారిలో ఎవరైనా ఆదమరిచి వెళితే విద్యుత్ ప్రమాదానికి గురికావాల్సి వస్తుందని గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి సెంటరు, ఆరోగ్య ఉప కేంద్రాలకు ఎదురుగా ఉన్న విద్యుత్ తీగలు ఒకదానికి ఒకటి రాసుకుంటూ దినదినానికి కిందికి వేలాడుతున్నాయి. పేరూరు గ్రామానికి, దారిలో నిత్యం గ్రామస్తులు ఆరోగ్య కేంద్రానికి, విద్యార్థులు, అంగన్వాడి చిన్నారులు నిత్యం తిరుగుతూ ఉంటారు. విద్యుత్ తీగలు రహదారికి అడ్డంగా కిందికి వేలాడుతూ ఉండడంతో ఎప్పుడు ప్రమాదంలో జరుగుతుందోనని గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. ఏ ప్రమాదం జరగకుండా ఉండేందుకు సంబంధిత అధికారులు స్పందించి కిందికి వేలాడిన విద్యుత్ తీగలను పైకి లాగి ప్రత్యేక స్తంభాన్ని ఏర్పాటు చేయాలని పలుమార్లు చెప్పినా ఇంతవరకు విద్యుత్ అధికారులు సమస్యను పరిష్కరించలేదని, అధికారులు గ్రామం వైపు కన్నెత్తి చూడలేదని ప్రజలు చెబుతున్నారు. ఏమి చేయాలో తోచక గ్రామస్తులు విద్యుత్ తీగలను ఒక వెదురు బొంగుతో పైకి ఉండేలా తాత్కాలికంగా ఏర్పాటు చేశారు. ఉన్నతాధికారులు స్పందించి ప్రత్యేక విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

వెదురు బొంగుతో విద్యుత్ తీగలను పైకెత్తిన గ్రామస్తులు

## కోటపాడులో ముమ్మరంగా శానిటేషన్ పనులు

**శిరివెళ్ల :** మండలంలోని కోటపాడు గ్రామంలో శానిటేషన్ పనులు ముమ్మరంగా చేపట్టినట్లు గ్రామపంచాయతీ సర్పంచి డి హుస్సేన్ బి గుర్రప్ప తెలిపారు. గ్రామంలో జరుగుతున్న తిరుణాలను దృష్టిలో పెట్టుకొని బుధవారం వీధి వీధిన, ప్రతి పబ్లిక్ చేతిపంపు వద్ద, తాగునీటి వనరుల వద్ద, ప్రభుత్వ కార్యాలయాలు, ఆలయ ప్రాంగణాల వద్ద శానిటేషన్ పనులు చేయించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ శరీఫా బి పాల్గొన్నారు.

## అంగన్వాడీల ఆధ్వర్యంలో ఆటల పోటీలు

**బేతంచర్ల :** మండలంలోని బుగ్గానపల్లిలో అంగన్వాడీ కేంద్రం-1లో సిఐటియు అనుబంధ సంఘం అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో టీచర్ జి.షేబరాణి, సహాయకురాలు భూలక్ష్మిలు బుధవారం చిన్నారులకు, మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు వారు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు శిరీష, హైమావతి, లక్ష్మీదేవి, శ్రావణి, సుమలత, తహరున్ పర్వీన్, సనా, షకీలా బి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో హోంగార్డు మృతి

**ప్యాపిలి :** ప్యాపిలి గ్రామానికి చెందిన హోంగార్డు వీరాపురం రమేష్ (40) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. రమేష్ బేతంచర్ల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న స్థానిక సీఐ శ్రీరాములు రమేష్ కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ఖాతాదారులకు మెరుగైన సేవలు

**పోస్టల్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు**

**బనగానపల్లె రూరల్ :** పోస్టాఫీసులో ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తామని నంద్యాల జిల్లా పోస్టల్ సూపర్డెంట్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం బనగానపల్లె పోస్ట్ ఆఫీస్ పరిధిలో గ్రామాల్లో పని చేస్తున్న సిబ్బందికి, పోస్టల్ ఏజెంట్లకు సమావేశం బనగానపల్లె పోస్టమాస్టర్ మురళీకృష్ణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధులు సక్రమంగా నిర్వహించాలని, ఎన్నో సంవత్సరాల నుండి పోస్ట్ ఆఫీస్ సేవలు ప్రజలకు అందిస్తుందని తెలిపారు. ఖాతాదారులతో సమయస్ఫూర్తిగా వ్యవహరించి డిపాజిట్లు, సుకన్య సమృద్ధి పథకాలు తదితర సేవలను తెలుపుతూ డిపాజిట్లు సేకరించాలన్నారు. కార్యక్రమంలో ట్రెజరర్ నాగరాజు, పోస్టల్ సిబ్బంది, ఏజెంట్లు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రామోత్సవం

**అవుకు :** విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా రెండవ రోజు గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పేద పండితుడు దుర్భాక రామకృష్ణ శాస్త్రి ఆధ్వర్యంలో పూజలు, హోమాలు నిర్వహించారు. అనంతరం సీతారామ లక్ష్మణ హనుమంతుడి విగ్రహాలను ట్రాక్టర్‌పై గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్ర పోటీలకు విద్యార్థిని మమత ఎంపిక

**ఆత్మకూరు :** స్థానిక కరివేన డిపోలు స్కూల్ విద్యార్థిని మమత ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు స్కూల్ ఫాదర్ ఆనంద్ తెలిపారు. బుధవారం విద్యార్థిని మమతను ఫాదర్ ఆనంద్ అభినందించారు. ఈ నెల 28 నుంచి 30 వరకు కాకినాడలో జరగబోయే రాష్ట్ర బేస్ బాల్ ఛాంపియన్షిప్‌లో పాల్గొంటుందని వెల్లడించారు. పిఇటి నాగేంద్ర పాల్గొన్నారు.

## సీనియర్ నాయకుడిని పరామర్శించిన భూమా

**చాగలమర్రి :** మండలంలోని డి.కొత్తపల్లె గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు నడిపి నర్సిరెడ్డి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతున్నాడు. విషయం తెలుసుకున్న ఆళ్ళగడ్డ నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ భూమా కిషోర్ రెడ్డి బుధవారం ఇంటికెళ్ళి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముత్యాలపాడులో మిద్దె పెద్ద ఓబయ్య కుమారుడు శివ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో విక్రం నరసింహారెడ్డి, హరిచంద్రారెడ్డి, టిఎన్‌ఎల్ పుల్లయ్య, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు చీరలు పంపిణీ

**డోన్ :** డోన్ పట్టణంలోని వైయస్ నగర్‌లో ఉన్న హొసన్న వృద్ధాశ్రమంలో ప్యాపిలి మండలం కోటకొండ గ్రామానికి చెందిన కమతం పాపయ్య, లీలావతి దంపతుల కుమారుడు కమతం రామాంజనేయులు మొదటి వర్ధంతి సందర్భంగా అయన భార్య రాజేశ్వరి వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. అలాగే వారికి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జాన ప్రభాకర్ మాట్లాడుతూ సందర్భం ఏదైనా నలుగురికి సహాయం చేసే గుణం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలన్నారు. చనిపోయిన భర్త జ్ఞాపకార్థం ఇలా చేయడం చాలా సంతోషమన్నారు. కార్యక్రమంలో సూరి, భార్గవి, రామ్ భూపాల్, జయ సూర్య, ఆశ్రమ సూపర్వైజర్ భారతి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు చీరలు అందిస్తున్న కమతం రాజేశ్వరి

## నిత్య అన్నదాన పథకానికి విరాళాలు

**శ్రీశైలం :** శ్రీశైల దేవస్థానంలోని నిత్య అన్నదాన పథకానికి బుధవారం విశాఖపట్నంకు చెందిన డాక్టర్ చొప్పకట్ల వెంకట సత్య సుబ్రహ్మణ్యం రూ. 1,01,116 విరాళంగా అందజేశారు. అలాగే గోసంరక్షణ పథకానికి హైదరాబాద్‌కు చెందిన దివ్య శ్రావణ్ కుమార్ రూ.1,00,111 విరాళంగా అందజేశారు. దాతలకు శేష వస్త్రాలను, ప్రసాదాలను అధికారులు అందజేశారు.

## కరీముల్లా కుటుంబానికి సిఎం సహాయనిధి చెక్కు అందజేత

**ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్**

నంద్యాలలోని 39వ వార్డ్ రోజకుంట ప్రాంతంలోని కరీముల్లా కరీముల్లా కుటుంబసభ్యులకు సిఎం సహాయనిధి చెక్ రూ. 6 లక్షలు ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిశోర్ రెడ్డి బుధవారం అందజేశారు. గతంలో 3 లక్షలు ఎమ్మెల్యే సొంత నిధులను ఇచ్చారని, తమ కుటుంబానికి అండగా నిలబడిన ఎమ్మెల్యేకు, సిఎం జగన్ మోహన్ రెడ్డికి రుణపడి ఉంటామని కరీముల్లా కుటుంబసభ్యులు తెలిపారు.

చెక్ అందజేస్తున్న ఎమ్మెల్యే,మునిసిపల్ ఛైర్మన్